ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 18 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 204 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కొమురం భీమ్, వాల్మీకిలకు సిఎం రేవంత్ నివాళి



# రాడార్ కేంద్రంపైనా రాజకీయమా

## దేశ రక్షణపై ఇంతటి దౌర్భాగ్యపు మాటలా కెటిఆర్ తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్



**హైదరాబాద్,అక్టోబర్17(అక్షరం న్యూస్):**
రాడార్ స్టేషన్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిందే బీఆర్ఎస్ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వాళ్లు దిగిపోయే నాటికి అన్ని పర్మిషన్లు తీసుకున్నారని తెలిపారు. దేశ భద్రతను కూడా రాజకీయాలకు ముడిపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశ భద్రతను వ్యతిరేకిస్తే వాడు కసబ్ కంటే హీనుడు అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. లక్షల ఎకరాలు కాలుష్యం చేయాలని చూసిన వాళ్లు రాడార్ సెంటర్ గురించి మాట్లాడుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు. దేశ ప్రయోజనాల కోసం పెట్టే ప్రాజెక్టును ఎలా అడ్డుకుంటామని ఆయన ప్రశ్నించారు. 12 లక్షల చెట్లు పోతున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. వందలు, వేలల్లోనే చెట్లు పోతున్నాయని సీఎం చెప్పారు. ఆ చెట్లకు ఐదింతలు మొక్కలు




# కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల..3 నెలలు మూసీ ఒడ్డున ఉంటారా?

## సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్17(అక్షరం న్యూస్):**
తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు.
"మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టాం. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు.

# కొమురం భీమ్ పోరాటమే మనకు రక్ష

## ఆయనే లేకుంటే ఇంత స్వేచ్ఛ దక్కేది కాదు భీమ్ వర్ధంతి సభలో మంత్రి సీతక్క

**కొమురం భీం,అక్టోబర్17(అక్షరం న్యూస్)**
: ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాట యోధుడు కొమురం భీం అని.. ఆయన లేకపోతే ఇవాళ మనం ఉండకపోయేవాళ్లమని మంత్రి సీతక్క అన్నారు. కెరమెరి మండలం జోడేఘాట్‌లో కొమురం భీం 84వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ.. కొమురం భీం పోరాటంతోనే ఆదివాసీలకు హక్కులు సిద్ధించాయని కొనియాడారు. కొమురం భీం పోరాట స్పూర్తితో సాగిన పోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తు చేశారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ సానుకూలంగా ఉన్నారని సీతక్క తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లక్ష 60 వేల ఎకరాల



# పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

## అధికారులను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్,అక్టోబర్17(అక్షరం న్యూస్):**
ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్,



## మహిళ మీద కన్నేసి బాలిక హత్య

### సూరారం బాలిక మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు




## సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా



# పరిహారం ఇప్పిస్తాం!

**బాధితులకు అండగా హైడ్రా చీఫ్**
**బిల్డర్ల చేతిలో నిర్వాశితులు మోసపోయినట్లు గుర్తింపు**
**వారి మాయాలో పడి సర్వం కోల్పోయిన ఇంటి యజమానులు**
**నష్ట పరిహారం ఇప్పించే దిశగా హైడ్రా అడుగులు**
**సోషల్ మీడియాలో పోస్టుకు స్పందించిన కమిషనర్ రంగనాథ్**
**బిల్డర్ల వల్లే చెరువులు, కుంటలు మాయం**
**ఇకమీదట ప్రత్యేక దృష్టి పెడతామన్న హైడ్రా చీఫ్**
**అక్రమణదారులకు నోటీసులు ఇస్తామని వెల్లడి**

**హైదరాబాద్,అక్టోబర్17(అక్షరం న్యూస్):**
అక్రమణ బాధితులకు అండగా ఉండాలని హైడ్రా చీఫ్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. బిల్డర్ల మాయ మాటలతో ఇండ్లు కొని చాలామంది మోసపోయినట్టు గుర్తించారు. అలాంటి ఇండ్ల కూల్చివేతలతో పూర్తిగా నష్టపోయిన నిర్వాశితులకు నష్టపరిహారం అందించే దిశగా ఆయన చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల వివాదాస్పదమైన పటేల్‌గూడ నిర్మాణాల కూల్చివేతకు సంబంధించి సోషల్‌మీడియాలో ఓ వ్యక్తి లేవనెత్తిన అంశంపై



# అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

## హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, చంద్రబాబు



చండీగఢ్,అక్టోబర్17: హరియాణా ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 90 అసెంబ్లీ స్థానాలకుగానూ 48 చోట్ల బీజేపీ గెలుపొందింది. గవర్నర్ బండారు దత్తాత్రేయ.. నాయబ్ సింగ్‌తో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ , ఏపి సిఎం చంద్రబాబు నాయుడు

# రాడార్ కేంద్రంపైనా రాజకీయమా

నాటుతారని తెలిపారు.వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ కేంద్రానికి కేంద్ర మంత్రి రాజ్?నాథ్?సింగ్ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్ ను నేవీ ఇక్కడ నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్?ను ఉపయోగిస్తుంది. నేవీ రాడార్?కు సంబంధించి దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ లు వచ్చినప్పటికీ.. గత ప్రభుత్వం భూముల కేటాయించలేదు. ఈ ఏడాది జనవరిలో కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. అనంతరం వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1,174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

# పరిహారం ఇప్పిస్తాం!

కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పటేల్గూడలో ఓ ఇంట్లో యజమాని గృహప్రవేశం చేసిన ఆరు రోజులకే ఆ ఇంటిని కూల్చేశారని, ఇప్పటికీ ఆ శిథిలాలు అలాగే ఉండటంతో దాని యజమాని నిత్యం వచ్చి చూసుకుని కుంగిపోతున్నట్లు ట్విట్టర్లో ఓ వ్యక్తి హైడ్రాను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టాడు.. దీనిపై హైడ్రా చీఫ్ రంగనాథ్ స్పందించారు. బిల్డర్ల మాయజాలంతో మోసపోయిన వారికి పరిహారం ఇప్పించేందుకు ప్రయత్నిస్తాం అని స్పష్టం చేశారు.

ఒకచోట పర్మిషన్.. మరోచోట నిర్మాణం..

'నా ప్లాట్కి అనమతి తీసుకుని నీ ప్లాట్లో ఇల్లు కడితే చూస్తూ ఊరుకుంటావా? ఇక్కడ జరిగిందీ అదే. అప్రూవల్ తీసుకున్నది, రిజిస్ట్రేషన్ చేసింది, కోర్టులో స్టే ఆర్డర్ తెచ్చుకున్నది పటేల్గూడలోని సర్వే నెం.6లో ఉన్న భూమికి. కానీ నిర్మాణాలు చేపట్టింది మాత్రం సర్వే నెం.12లోని భూమిలో. సర్వే నెం.12ను సర్వే నెం.6గా నమ్మించి, మోసం చేసిన బిల్డర్ని డబ్బు అడగాలి. అక్కడ శిథిలాలు తొలగించకపోవడానికి హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కారణం' అంటూ వ్యాఖ్యను పోస్టు చేస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ను ట్యాగ్ చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

పంచాయితీ సెక్రటరీని తొలగించాం..

'పటేల్గూడ సర్వే నెం.12లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన పంచాయతీ సెక్రటరీ చాలా రోజుల క్రితమే సస్పెండ్ అయ్యారు. ఇలాంటి మోసాలు చేసిన బిల్డర్లను అరెస్టు చేయడంతో పాటు ప్రాసిక్యూట్ చేయాలి. అతడి ఆస్తులను ఎటాచ్ చేయాల్సిందే. ఇలాంటి బిల్డర్ల చేతిలో మోసపోయిన సామాన్యులు ఎవరైనా స్థానిక పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేస్తే వారికి హైడ్రా అండగా ఉంటుంది. అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తుంది' అని ప్రకటించారు.

జలవనరులను ఆక్రమించింది బిల్డర్లే %రాజధానిలోని జలవనరుల్ని ఆక్రమించిన వారిలో బిల్డర్లే అత్యధికంగా ఉన్నట్లు హైడ్రా అధికారులు అనుమానిస్తున్నారు. ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), బఫర్ జోన్లను కబ్జా చేస్తున్న వీళ్లు వాటిలో ఇళ్లు కట్టేందుకు అవసరమైన అనుమతులు తీసుకోవడానికి బోగస్ సర్వే నెంబర్లు వాడుతున్నట్లు ప్రాథమిక ఆధారాలు సేకరించారు. సమీపంలో ఉన్న సాధారణ పట్టా భూమి సర్వే నెంబర్లు ఎఫ్టీఎల్కి సంబంధించినవి అన్నట్లు నమ్మించి కథ నడిపిస్తున్నారు. ఈ విషయాలు తెలియక ఆ ఇళ్లు, ప్లాట్, ఫ్లాట్స్ను ఖరీదు చేస్తున్న సామాన్యులు మోసపోవడంతో పాటు ప్రభుత్వం విభాగాలు చర్యలు తీసుకున్నప్పుడు సర్వం కోల్పోతున్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కీలక నిర్ణయం తీసుకుంది.

పెరిగిన హైడ్రా అధికారాలు

%ఇప్పటి వరకు జీహెచ్ఎంసీకి ఉన్న రోడ్లు, డ్రెయిన్లు, జలవనరులు, ఖాళీ ప్రదేశాలు, పబ్లిక్ పార్కులు, పబ్లిక్ స్ట్రీట్స్ తదితరమైన వాటి రక్షణ బాధ్యతను ప్రభుత్వం హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్కు అప్పగించింది. జీహెచ్ఎంసీ యాక్ట్లోని సెక్షన్ 374బి మేరకు ఈ అధికారాలను బదలాయించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు మునిసిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వు జారీ చేశారు. హైడ్రాకు ఈ అధికారాలు అప్పగించేందుకే జీహెచ్ఎంసీ యాక్ట్ –1955లో 374 బి సెక్షన్ను ఇటీవల కొత్తగా చేర్చగా, సంబంధిత ఆర్డినెన్స్కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం తెలిసిందే. దీంతో విపత్తు నిర్వహణ పనులతో పాటు జీహెచ్ఎంసీకి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఆస్తుల పరిరక్షణ బాధ్యతల్ని కూడా హైడ్రా నిర్వహిస్తుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు వృత్తిపర నైపుణ్యమున్న ప్రత్యేక ఏజెన్సీఅవసరమని భావించిన ప్రభుత్వం హైడ్రాకు జీహెచ్ఎంసీకున్న అధికారాలను బదలాయించింది. దేశంలోని అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్లలో ఒకటైన హైదరాబాద్లో లంగ్స్పేసెస్గా ఉన్న పార్కులు, సరస్సులు తదితరమైనవి కబ్జాల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన అవసరమున్నందున ప్రత్యేక ఏజెన్సీ అవసరమని ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విపత్తు నిర్వహణకు కూడా సహాయకంగా ఉంటుందని పేర్కొంది. రెండు బాధ్యతలు హైడ్రా నిర్వహిస్తుందని తెలిపింది.

ఇక అక్రమణలదారులకు మేమే నోటీస్ లు ఇస్తాం..

మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై స్పందించిన రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు.జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు.

# అట్టహాసంగా నాయబ్ సింగ్ సైనీ ప్రమాణం

తదితరులు హాజరయ్యారు. సీఎంతోపాటు అనిల్ విజ్, క్రిషన్ లాల్ పన్వార్, రావ్ నర్బీర్ సింగ్, మహిపాల్ ధండా, విపుల్ గోయెల్, అరవింద్ కుమార్ శర్మ, శ్యామ్ సింగ్ రాణా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడ సీఎం సహా 14 మంది మంత్రులు ఉండే అవకాశం ఉంది. సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగియడంతో పంచ్కులాలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఎన్డీయే విస్తృత సమావేశం జరిగింది. దీనికి పవన్ కల్యాణ్ హాజరు కానున్నారు. జమిలి ఎన్నికలు, జనగణన, ఉమ్మడి పౌర స్మృతి తదితర కీలక అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నాయి. బీజేపీకి, ఎన్డీయే పార్టీలకూ మధ్య సమన్వయానికి ఒక కమిటీ ఏర్పాటు చేయవచ్చని, ఇదే సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించవచ్చని చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ 48, కాంగ్రెస్ 37 సీట్లలో గెలుపొందాయి. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ హరియాణాలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని అంచనా వేసింది. 90 స్థానాల్లో 67.9 శాతం పోలింగ్ నమోదైంది. గెలుపొందిన సీనియర్ నేతల్లో నయాబ్ సింగ్ సైనీతో పాటు, కాంగ్రెస్ నేత భూపిందర్ సింగ్ హుడా, ఃఏఖ నేత అనిల్ విజ్ (అంబలా కాంట్), శ్రుతి చౌదరి (తోషమ్), ఎఔఒఆ అర్జున్ చౌతాలా తదితరులు ఉన్నారు.

## కేటీఆర్, హరీశ్రావు, ఈటల..3 నెలలు

# మూసీ ఒడ్డున ఉంటారా?

నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదుమూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేమలఘాట్లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా? మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?" అని సీఎం ప్రశ్నించారు.

ఆ ముగ్గురూ మూసీ ఒడ్డున ఉంటారా?

'మూసీ సుందరీకరణ కోసం ప్రణాళికలు రూపొందించామని కేటీఆర్ అనలేదా? అడ్డుకుంటున్న నేతలు 3 నెలలు మూసీ ఒడ్డున జీవించాలి. కేటీఆర్, హరీశ్రావు, ఈటల 3 నెలలు మూసీ ఒడ్డున ఉండాలి. వాళ్లు 3 నెలలు అక్కడ ఉంటామంటే కావాల్సిన వసతులు కూడా కల్పిస్తాం. ఆ ముగ్గురూ మూడు నెలలు అక్కడ ఉంటే.. ఈ ప్రాజెక్టును ఆ పేస్తాం. మూసీ పరివాహకంలోనే ఉండి ప్రజల కోసం పోరాడాలి, వారి జీవితం బాగుందని నిరూపించాలి. మూసీ ప్రజల కోసం ఏం చేద్దామో అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలి. మూసీ పునరుజ్జీవం కోసం మీ వద్ద ఉన్న ప్రణాళిక చెప్పండి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలి. విపక్ష నేతల సందేహాలు ఏమిటో చెప్పాలి" అని సీఎం ప్రశ్నించారు.

# మహిళ మీద కన్నేసి బాలిక హత్య

మేడ్చల్,అక్టోబర్17:

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా పండుగ రోజు జరిగిన దారుణ ఘటనపై పోలీసులు కూపీ లాగి ఛేదించారు. అదృశ్యమైన ఏడేళ్ల చిన్నారి చివరికి ఓ సంచిలో మృతదేహమై కనిపించడంతో కేసు విషాదాంతమైంది. ఈ కేసును మేడ్చల్ జిల్లా సూరారం పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా, అసలు విషయం వెలుగుచూసింది. వివాహిత మీద కన్నేసిన నిందితుడు ఆమె కుమార్తెను హత్య చేశాడు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇద్దరు కుమార్తెలు ఉన్న గ్రామానికే చెందిన మహిళతో కలిసి కుత్బుల్లాపూర్ పరిధి సూరారం జీవన్ జ్యోతినగర్ లో ఉంటున్నాడు. కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మహిళకు ఇద్దరు కూతుళ్లు కాగా, పెద్ద కూతురు జోష్న వయసు ఏడేళ్లు. ఈ క్రమంలో ప్రభాకర్ కు ఆ ప్రాంతానికే చెందిన తిరుపతి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ప్రభాకర్ తన ఇంట్లోనే తిరుపతితో కలిసి తరుచూ మద్యం సేవించేవాడు. ఆ క్రమంలో ప్రభాకర్ ఇంట్లో ఉన్న మహిళపై తిరుపతి కన్నేశాడు. ఇద్దరు పిల్లలు, ప్రభాకర్ అడ్డు తొలగించుకుంటే ఆ వివాహితను తన సొంతం చేసుకోవాలని భావించాడు. తన ప్లాన్ ప్రకారం అక్టోబర్ 12న ఉదయం వివాహిత పెద్ద కుమార్తె (7)ను తన ఇంటికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం తిరుపతి ఆ బాలికను తిరిగి తీసుకొచ్చి ప్రభాకర్ ఇంట్లో వదిలేశాడు. సాయంత్రం మరోసారి ప్రభాకర్ ఇంటికి వచ్చి చూడగా, ఎవరూ లేరని తెలుసుకున్నాడు. దాంతో బాలికకు మరోసారి మాయ మాటలు చెప్పి బైకు మీద తీసుకెళ్లాడు. అయితే రాత్రి అయినా బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ప్రభాకర్, మహిళ కలిసి సూరారం పోలీసులను ఆశ్రయించారు. బాలిక అదృశ్యమైందని ఫిర్యాదు చేసి వివరాలు ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యేక బృందాలతో బాలిక ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో మేడ్చల్ పోలిస్స్టేషన్ పరిధి బాసరేగడి గ్రామం సమీపంలో ఓ సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. ఆ డెడ్ బాడీ అదృశ్యమైన చిన్నారిదేనని నిర్ధారించారు. బాలిక కనిపించకుండా పోయిన తరువాత నుంచి తిరుపతి జాడ లేకపోవడంతో పోలీసుల ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టారు. బాలికను బైకు మీద తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా ద్వారా గుర్తించిన పోలీసులు మంగళవారం నిందితుడు తిరుపతిని అరెస్ట్ చేశారు.నిందుతుడు తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చిన్నారిని బైకు మీద తీసుకెళ్లిన తిరుపతి బాసరగడి గ్రామం దగ్గర కత్తితో చిన్నారి గొంతు కోశాడు. కడుపుతో సైతం కత్తితో పొడిచి బాలికను చంపినట్లు నిందితుడు తిరుపతి అంగీకరించాడు. బాలిక మృతదేహాన్ని ఓ సంచిలో మూటకట్టి సమీపంలోని అటవీ ప్రాంతంలో విసిరేసి పారిపోయినట్లు తెలిపాడు.

# కొమురం భీమ్ పోరాటమే మనకు రక్ష

పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. మరోవైపు ఫారెస్ట్ అధికారులకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. పోడు భూముల విషయంలో అత్యుత్సాహం చూపించొద్దని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. ప్రజలపై దౌర్జన్యం చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కొమురం భీం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్న సీతక్క.. ఇక్కడ రోడ్లు, ఇండ్లు, హాస్టల్?ల అభివృద్ధికి మేము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నివేదిక రెడీ చేసి ఇవ్వాలని కలెక్టర్ మంత్రి సీతక్క ఆదేశించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి జోడే ఘాట్ వస్తారని.. జోడేఘాట్ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని.. అధికారులకు మీ సమాచారం ఇవ్వాలని.. సబ్ క్యాస్ట్ చెప్పుకోవాలని ఆదివాసీలకు సూచించారు. ఆడవాళ్ళ జోలికి వస్తే ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని.. మేం వెంటే ఉంటామని భరోసా కల్పించారు. ఇది మీ ప్రభుత్వం.. మీ మనుషులమని అన్నారు.

# సుప్రీం తదుపరి చీఫ్ జస్టిస్గా సంజీవ్ ఖన్నా

న్యూఢిల్లీ,అక్టోబర్17: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నవంబర్ 10తో ముగియనుంది. దాంతో తన తరువాత సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పేరును ఆయన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సుప్రీంకోర్టులో చంద్రచూడ్ తర్వాత సీనియర్ జడ్జిగా ఖన్నా ఉన్నారు. జస్టిస్ చంద్రచూడ్ సిఫార్సులను కేంద్రం ఆమోదిస్తే 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా నియమితులు కానున్నారు. నియమితులైతే 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవిలో ఉంటారు. 2019లో ఢిల్లీ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఖన్నా పదోన్నతి పొందారు. నిబంధనల ప్రకారం జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ పరిశీలించి ప్రధానమంత్రికి పంపిస్తుంది. ప్రధాని మోదీ ఆమోదం తరువాత రాష్ట్రపతి వద్దకు వెళుతుంది. రాష్ట్రపతి ఆమోదముద్రతో తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎంపిక ఖరారవుతుంది. 2022 నవంబర్ 9వ తేదీన ఛీఫ్ జస్టిస్గా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఎక్కువకాలం ఈ పదవిలో ఉన్నారు. సంప్రదాయం ప్రకారం సీజేఐ తన తర్వాత ఆ పదవిని చేపట్టేందుకు అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్గా ఉన్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా బార్ కౌన్సిల్ ఆఫ్ ఢిల్లీలో న్యాయవాదిగా 1983లో పేరు నమోదు చేసుకున్నారు. తీస్ హజారీ కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. ఆ తరువాత ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగారు. 2004లో ఇన్కంటాక్స్ శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్గా సేవలందించారు. ఢిల్లీ హైకోర్టులో ఎమికస్ క్యూరీగా, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా సేవలు అందించారు. ఆ తరువాత 2005లో ఢిల్లీ హైకోర్టు అడిషనల్ జడ్జిగా, 2006లో శాశ్వత న్యాయమూర్తిగా నియామితులయ్యారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ జ్యుడీషియల్ అకాడమీ ఛైర్మన్గా, ఢిల్లీ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇన్ఛార్జిగా కొనసాగారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఏ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించకుండానే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఎలక్టోరల్ బాండ్స్, ఆర్టికల్ 370 తొలగింపు, సెంట్రల్ విస్టా ప్రాజెక్ట్ సంబంధిత కేసుల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా పాత్ర కీలకమైంది. కాగా నవంబరు 11న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ విరమణ చేయనున్నారు. ఆ మరుసటిరోజు అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సీజేఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ చంద్రచూడ్ 2022 నవంబరు 9 న జస్టిస్ యూయూ లలిత్ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కాలంలో రెండేళ్ల పాటు సీజేగా ఉన్నది చంద్రచూడ్ మాత్రమే. అంతేకాదు, జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ విశ్వనాథ్ చంద్రచూడ్ సుప్రీంకోర్టు 16 ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అత్యధికాలం సీజేఐగా పనిచేసింది కూడా ఆయనే. ఏకంగా 7 సంవత్సరాల 139 రోజుల పాటు పదవీలో కొనసాగారు.

# పకడ్బందీగా గ్రూప్-1 పరీక్షలు

శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ .. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి.

టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

## కొమురం భీమ్, వాల్మీకిలకు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,అక్టోబర్17(అక్షరం న్యూస్):**

కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. భీమ్ పోరాటాన్ని తలచుకున్నారు. కొమురం భీమ్ చిత్రపటానికి నివాలు అర్పించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు కూడా నివాళి అర్పించారు. అలాగే వాల్మీకి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. వాల్మీకి చిత్రపటానికి నివాలు అర్పించిన వారిలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలి !

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేరుస్తామని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్లుగా అడుగులు వేయాలి. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న ఆకాంక్షలు త్వరగా నెరవేర్చాలి. ఇదే సందర్భంలో ఇక ఉచిత పథకాలను దరిచేరకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు,రూపాయికి కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు చెక్ పెట్టాలి. పంటలను పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలకు కొనడమే రైతులను ఆదుకోవడం అవుతుంది. వారికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పంటరుణాలను అందించడం,నీట వసతి కల్పించడం ప్రధాన ఎజెండా కావాలి. ఇవన్నీ కల్పించి పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల్లో ఆదుకునేలా ఉండాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇలా చేస్తే వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇవి చేయకుండా నేలవిడిచి సాము చేయడం సరికాదు. అలాగే విద్యావైద్య రంగాలను కూడా గ్రామస్థాయి లో పటిష్టం చేయాలి. సాగు,తాగునీటి వనరులతో పాటు, పంటలు పండే భూములకు ఇక్కడ కొదువలేదు. పనిచేయడానికి జనం ఉన్నారు. వీటి ఎలా ఉపయోగించాలన్నది నేతల సమర్థత మీద ఆధారపడి ఉంది. పథకాలు, పందేరాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లడం అసాధ్యం అని గుర్తించాలి. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలా అభూతకల్పనలు,భ్రమలు కల్పించడం మానుకోవాలి.అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయి. పంచాయితీలను పటిష్టం చేసి వాటి ద్వారానే గ్రామాల పురోభివృద్ధికి పాటుపడాలి. రాజ్యాంగం ఇచ్చి అధికారాలను పంచాయితీలకు దఖలు పర్చాలి. తెలంగాణ ప్రజల బతుకులు మారాలన్న ఏకైక లక్ష్యంతో పోరాటం చేసి సాకారం చేసుకున్న ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి అయ్యాయి. నిజానికి ఇలాంటి చిన్న రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నా ప్రజల ఆకాంక్షలు తీరలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పదేళ్లు కల్వంకుంట్ల కుటుంబం రాజభోగాలు అనుభవించింది. గడీల పాలన అందించింది. దీనిని నిందిస్తూ కాలయాపన చేయకుండా రేవంత్ సర్కార్ ముందుకు సాగాలి. అలాగే ఈ పదేళ్లలో తెలంగాణలో ఎవరి బతుకులు మారాయన్నది గమనిస్తే.. రాజకీయ పార్టీల్లో కొందరి బతుకులు మారాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో ప్రజల బతుకులు అలాగే ఉన్నాయి. ఈ క్రమంలో పదేళ్ల పాలనపైనా, ప్రజల జీవన చిత్రంపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రేవంత్ ప్రభుత్వం గత విధ్వంసాలను గుర్తించి ముందుకు సాగాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చర్చించాలి. మూసపద్దతిలో కాకుండా నిర్మాణాత్మక వైఖరితో ముందుకు సాగితే సింగపూర్, మలేషియా లాంటి చిన్నచిన్న దేశాలను అధిమించవచ్చు. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న నినాదంలో ఏవీ సాకారం కాలేదు. గత ప్రభుత్వ తప్పిదాలను సమీక్షించుకుని ప్రజలు కోరుకుంటున్న విధంగా పాలన సాగించాలే కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలి. లేకుంటే..రాజకీయాల్లో ప్రజలు తమదైన రీతిలో బుద్ధి చెబుతారని గుర్తించాలి. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు లోనూ.. పథకాలను అమలు చేయడంలోనూ.. అంతకు మించిన స్వార్థ ప్రణాళికతో కెసిఆర్ తొమ్మిదిన్నరేళ్లు పాలించారు. అందుకే ఆయన రాజకీయ జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అప్రతిహతంగా కొనసాగింది. కానీ ప్రజలనే వారు ఎల్లవేళలా దేగకళ్లు పెట్టుకుని చూస్తుంటారని గమనించలేదు. ఇవాళ తెలంగాణ అమరవీరుల కోసం కన్నీరు కారుస్తానంటే ప్రజలు నమ్మరు. తవ్వినకొద్దీ అవినీతి పుట్టలు బయటపడుతున్నాయి. ఒక్కో పథకం తవ్వేకొద్దీ అవినీతే తప్ప ప్రజలకు మేలు చేసిన ఆనవాళ్లు కానరావడం లేదు. కాళేశ్వరంతో పాటు అనేక

ప్రాజెక్టులను కట్టినట్లు చెప్పి అవినీతిని పారించారు. చెరువులను పునరుద్దరించి గొలుసుకట్టు చెరువులకు ప్రాణం పోసామని డొల్ల మాటలు ప్రచారం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేసామని బుకాయించారు. హరితహారంతో పచ్చదనాన్ని పెంచామని చెప్పి పచ్చి అబద్దాలు చెప్పారు. అన్ని పథకాల్లో అవినీతి దాగివుందన్న సత్యం బయటకు రావడంతో ప్రజలతో పాటు ప్రపంచం కూడా విస్తుపోయింది.ప్రజలకు ఆదర్శ నేతగా నిలవాల్సిన కెసిఆర్ కేవలం తన కుటుంబం, తన బంధువుల కోసం స్వార్థ రాజకీయాలు చేసారని చెప్పడంలో సందేహం లేదు. ఓ రకంగా చెప్పాలంటే పదేళ్ల కెసిఆర్ పాలన అంతా గోబెల్స్ ప్రచారంతో సాగింది. ఇప్పుడు అధికారం కోల్పోవడంతో అదే పనిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు. నిత్యం ఏదో ఒక ఆరోపణతో తమ గత పాపాలను బయటకు రాకుండా చూస్తున్నారు.తెలంగాణలో కెసిఆర్ను మించిన విజినరీ నేత లేడని అప్పుడూ, ఇప్పుడూ భ్రమింప చేస్తున్నారు. కరిమింగిన వెలగ పండులా ఆయన విజినరీ అంతా లోపాలపుట్ట అని తేలింది. అనేక ఆశలు,ఆశయాలతో, అమరుల త్యాగాల తో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా, స్వార్థమనే పథకంలో కొట్టుకు పోయాయి. ఈ క్రమంలో పదినెలల రేవంత్ ప్రభుత్వం ఆర్భాటాలకు, అనవసర ఖర్చుల కు, ఉచిత పథకాల జోలికి పోకుండా క్షేత్రస్థాయిలో సమస్యలపై దృష్టి సారించాలి. తెలంగాణ అభివృద్ధిని మళ్లీ పట్టాలకు ఎక్కించాలి. తాము ఇచ్చిన గ్యారెంటీల పేరుతో కాలక్షేపం చేయకుండా గ్రామస్థాయిలో సమస్యలను ఆకళింపు చేసుకోవాలి. గ్రామాలను బలోపేతం చేసి అభివృద్ది చేయాలి. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చామన్న ఘనత సాధించాలి. ఉద్యోగాల కల్పన, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, వ్యవసాయాన్ని బలోపతేం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలి.



# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్న వ్యవసాయ శాఖ..



## అల్ప జీవులపై అధికారుల ఆధిపత్యధోరణి తగదు
## అరకొర జీతం తో అష్ట కష్టాలు పడుతున్న కాంట్రాక్ట్ ఏఈఓలు

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు ఏఈఓ లకు మధ్యన చిలికి చిలికి పెద్ద గాలి వాన లా ముదురుతుంది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలో డిజిటల్ అగ్రి మిషన్ లో భాగంగా ఆయా రాష్ట్రాలలో సాగులో ఉన్న భూమిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ప్రతి ఒక గుంట భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఫోటోలు తీయడం ద్వారా ఆయా పంటల వివరాలను డిజిటలైజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించి తదనుగుణంగాఈ సర్వే చేపట్టుటలో పాటించాల్సిన విధివిధానాలను, మార్గదర్శకాలను రూపొందించి ఈ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అంతే కాకుండా దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ పెంపొందించి వారికి తాత్కాలిక ఉపాధి కల్పన చూపించాలనే సదుద్దేశంతో ప్రతి 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున లోకల్ యూత్ మరియు కృషి సఖి ల పేర్లతో తాత్కాలిక ప్రాతిపదికన నిరుద్యోగ యువత ను అపాయింట్ చేసి వారి ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి గుంట భూమిని 100% అక్యురసి తో సర్వే చేపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ డిజిటల్ పంట సర్వే మార్గదర్శకాలకు రూపొందించింది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ తదితర 11 రాష్ట్రాలన్నీ కూడా క్షేత్రస్థాయిలో ప్రతి 1,000 ఎకరాలకు ఒక నిరుద్యోగ యువతను తాత్కాలిక ప్రాతిపదిక నియమించుకొని వారితో క్షేత్రస్థాయిలో పంటల సర్వేను పకడ్బందీగా చేపిస్తున్నారు.

కాగా కేంద్ర ప్రభుత్వం యొక్క మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సాగులో ఉన్న ఒక కోటి 50 లక్షల ఎకరాల సాగు భూములను సర్వే చేపించడానికి సుమారుగా 15,000 మంది సిబ్బంది అవసరం అవుతారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్న కేవలం 2,600 మంది ఏఈఓ లతోనే సుమారుగా 15,000 మంది చేయాల్సిన పనిని చేపించాలనే ప్రయత్నాలు చేయడం వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్యన తీవ్రమైన అఘాతాన్ని సృష్టిస్తుంది. 8 నుండి 10 మంది చేయాల్సిన పనిని కేవలం ఒక్క ఏఈఓ తోనే చేయించాలని చూడటం వల్ల ఏఈఓ ల పై తీవ్రమైన శారీరక, మానసిక ఇబ్బందులను కలిగిస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. రాష్ట్రంలో 2,606 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా ప్రస్తుతం 2,300 మంది మాత్రమే రెగ్యులర్ ఏఈవోలు ఉన్నారు, మిగతా 300 పైచిలుకు స్థానాలలో ఖాళీలు ఉండగా ఈ స్థానాల్లో నెలకు కేవలం 15,000 రూపాయల గౌరవభృతితో అవుట్సోర్సింగ్ విధానంలో కాంట్రాక్ట్ ఏఈఓ లను నియమించుకొని వారితో రెగ్యులర్ ఏఈఓ లు చేయాల్సిన అన్ని పనులను వ్యవసాయ శాఖ చేపించుకుంటుంది.

డిజిటల్ పంట సర్వే చేపట్టుటలో ఎదురయ్యే
శారీరక శ్రమ, ప్రాణ నష్టం, ఆర్థిక నష్టాలను తెలియజేస్తూనే అరకొర సిబ్బందితో ఒక కోటి 50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగుచే పంటల వివరాలను హడావిడిగా సర్వే చేపించడం వల్ల వచ్చే డేటా కూడా పూర్తిగా తప్పులతడకగా ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మారుమూల పంట క్షేత్రాలలో, కొండలు, గుట్టలలో, అడవి భూములలో పంట సర్వే కి ఒంటరిగా వెళ్లిన సందర్భాలలో ఏఈఓ లు అనుకోని ప్రమాదాల
బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలలో రెగ్యులర్ ఏఈఓ ల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా అండదండలు ఉంటాయి, వ్యక్తిగత ప్రమాద భీమా నగదు ఇవ్వడంతో పాటు వీరి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే అవకాశాలు ఉంటాయి. కానీ కాంట్రాక్టు విధానంలో నియమితులయ్యే కాంట్రాక్ట్ ఏఈఓ లకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు కూడా లభించవు. రెగ్యులర్ ఏఈవోలు చేయలేని పనిని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు బలవంతంగా కాంట్రాక్ట్ ఏఈఓ లతో చేయించే ప్రయత్నాలు మానుకోవాలని గురువారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఏఈఓ లు జిల్లా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య కి ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు వినతి పత్రం అందజేశారు.

వ్యవసాయ వృత్తి విద్య కోర్సులు చదువుకొని, నిరుద్యోగం కారణంగా, ఆర్థిక నష్టాల నుండి బయటపడాలనే ఉద్దేశంతో అతి తక్కువ జీవితంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఈఓ లపై ఉన్నతాధికారుల వేధింపు చర్యలను వెంటనే నిలిపివేయాల్సిందిగా ఏఈఓ లు అల్టిమేట్ జారీ చేశారు. తక్షణమే డిజిటల్ పంట సర్వే మొదలు చేయకపోతే నిర్దాక్షిణ్యంగా వీరిని ఉద్యోగం నుండి తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తుంది. కాంట్రాక్ట్ ఏఈఓ లకు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రెగ్యులర్ ఏఈఓ లు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. వీరిపై కక్షపూరిత చర్యలు మానుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని
రెగ్యులర్ ఏఈఓ లు పేర్కొంటున్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారుల జేఏసీ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, మహేష్ ,కుమార్ రాజా, సరిత, రాము, రవీందర్, ఆయేషా, ప్రతిభ, ఆదర్శ్, శివ, మరియు ఔట్సోర్సింగ్ ,ఆత్మ సిబ్బంది, జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులందరూ పాల్గొన్నారు.

# వడ్లు వర్షార్పణం...

## అకాల వర్షం.. అన్నదాత అతలాకుతలం
## కల్లాలను ముంచేత్తిన వరద
## ధాన్యం తడిసి అపారనష్టం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )**

అకాల వర్షం అన్నదాతలు ఆగం చేశాయి రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన ధాన్యం గింజలన్నీ నీటిపాలు చేశాయి ఆరుగాలం శ్రమించి పండించిన పంట తన కళ్లెదుటే నీటిపాలైన తీరును చూసి రైతన్నలు కంటతడి పెట్టారు బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు గాలి దుమారంతో పాటు మెరుపులు, ఉరుములతో కుండపోత వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం వలన ఊహించని నష్టం వాటిల్లింది కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్లు భారీ వర్షంతో తడిసిముద్దయ్యాయి. పలుచోట్ల వడ్ల గింజలు వరదలో కొట్టుకుపోయాయి. కుప్పలోని ధాన్యమంతా చిందరవందరయిాన పరిస్థితి కల్లాల్లో కనిపించింది.అ అర్ధరాత్రి కూడా ధాన్యం రాశులు తడవకుండా ప్లాస్టిక్ టార్పాలిన్లు, బరకాలు వేసినా అక్కడక్కడా తడవడంతో పూర్తిగా తడిచిపోకుండా కాపాడుకునేందుకు రైతు లు అష్టకష్టాలు పడ్డారు.వాతావరణంలో తరచూ జరుగుతున్న మార్పులు రైతులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రైతులు దీంతో సాధారణ ప ద్ధతిలో వరి పంటను కోతలు కోసి కుప్పలు వేసి నూర్పిళ్లు చేసే కన్నా నేరుగా వరికోత యంత్రాలతో మాసూళ్లు నిర్వహి స్తున్నారు. దీనివల్ల సమయం ఆదా అవుతోంది. ఇలా వచ్చిన ధాన్యంలో తేమ ఎక్కువగా ఉండడంతో ఆరబెట్టి విక్రయించాల్సి వస్తోంది. ఇలా ఆరబెట్టిన ధాన్యం ఇప్పుడు వర్షానికి చిక్కింది.ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంకా పలు ప్రాంతాల్లో కోసిన వరిపంట పొలాల్లోనే ఉండిపోయిం ది. ఆలస్యంగా వరినాట్లు వేసిన ప్రాంతాల్లో పంట మరో వా రంరోజుల్లో కోతకు వచ్చే దశలో ఉంది. ఇటువంటి తరుణం లో పడిన వర్షంతో కోసిన వరి పనులు వర్షపు నీటతడిచిపోయాయి

రేపు మాపో వరి కొద్దామనుకున్నా.ఇంతలో అకాల వర్షం వచ్చి పంట నేల వాలిపోయింది లోపల నీళు నిలవడంతో గింజలు నాని పోయాయి అని రైతులు ఆవేదన చెందడం కలచివేసింది ఎన్ని కష్టాలు వచ్చినా వరిని నమ్ముకుని పంట వేసిన ఈసారి వానలు పడక ముందే అమ్ముకుందామనే లోపు ఇలా అకాల వర్షం నష్టం చేసిందని సకాలంలో కొనుగోలు చేయకపోవడం సరైన రక్షణ చర్యలు లేకపోవడం వల్లే నష్టం వాటిల్లింది అని మరో రైతు తెలిపారు పది రోజుల కిందట కొనుగోలు కేంద్రంలో వడ్లు పోసి ఎండబెట్టినం తాటిపత్రులు లేవని ఇవ్వకపోవడంతో అప్పు చేసి కొనుగోలు చేశాం అయినా 10 బస్తాల ధాన్యం కొట్టుకపోయి మట్టిపాలైంది అని మరో రైతు ఆవేదన వ్యక్తం చేసాడు ఇలా మా ఆశలన్నీ




కొట్టుకపోయాయనికొట్టుకుపోయిన ధాన్యం కుప్పగా పేరుస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు దీనితో పాటు మరోవైపు కోతకు సిద్ధంగా ఉన్న వరిపంట నేలనంటింది. నేలకు వాలిన పం టపై వర్షం కురవడంతో పంట మొలకెత్తే అవకాశముందని రైతులు చెబుతున్నారు. దీనివల్ల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు సకాలంలో ధాన్యం కొనుగోళ్లలో అధికారులు ఆలస్యం చేస్తుండటంతో ఈ దుస్థితి తలెత్తిందని రైతులు వాపోతున్నారు.
ఎలాగైనా ధాన్యాన్ని కొనుగోలు చేసి తమని ఆదుకోవాలని రైతన్నలు ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు

## మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగా హన కార్యక్రమం
## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్: డాక్టర్ నిజాం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్17/అక్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో గురువారం మానసిక ఆరో గ్యం పై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆ ఫ్ ఎడ్యుకేషన్ కుటుంబ ఆరోగ్యంమరియు కుటుంబ సంక్షేమశాఖల ఆధ్వర్యంలో కళా శాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమా న్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిజాం తెలిపారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జిరమణ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ భారత దేశంలో20సంవత్సరాల వ్యవధిలో సాధా రణ ఆత్మహత్యలు 2శాతం ఉంటే విద్యా ర్థుల ఆత్మహత్యలు రెట్టింపు స్థాయిలో ఉ న్నాయని జాతీయ నేర గణాంకాల సంస్థ నివేదిక ప్రకారం గతపదిసంవత్సరాలలో వి ద్యార్థుల ఆత్మహత్యలు6654 నుండి130 04 కుపెరిగాయనిఅందులోబాలబాలికలు సమానస్థాయిలో ఆత్మహత్యలు చేసుకుం టున్నారని తెలిపారుమనిషి తన లక్ష్యాన్ని చేరుకోలేనప్పుడు నిస్సహాయుడిగా ఉండి తనభవిష్యత్తు అంధకారంగా కనిపించిన ప్పుడు విపరీత మానసిక ఒత్తిడికిగురై ఆ త్మహత్య ప్రేరేపిత ఆలోచనల వైపు మళ్ళి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపా రుజెండర్ ఎఫెక్ట్ మొబైల్ వాడకంమత్తు ప దార్థాలకుబానిసవ్వటంఆర్థిక సమస్యల వ ల్ల విద్యార్థుల లక్ష్యాన్ని చేరుకోలేకపోతు న్నారని అన్నారు ఎవరైతేముభావంగాఉం డి ఒంటరితనంసమయానికితినకపోవడం నిద్రపోకపోవడంఅదేతీరుగా ఆత్మహత్యల గురించి సంభాషించటం సోషల్ మీడియా లో అన్వేషించడం గుర్తించదగ్గ అంశాలని తెలిపారుచిన్నచిన్న విషయాలకి ఎక్కువ ఒత్తిడికి గురవుతూ పరీక్షల్లో ఫెయిలయ్యా మని ఉద్యోగాలురాలేదని ప్రేమలో విఫల మయ్యామని జీవితంలో ఇకసాధించలేమ నిమత్తు పదార్థాలకు బానిసై ఆత్మహత్యల కు పూనుకుంటున్నారని తెలిపారుఈ తర హాఆలోచనలుతగ్గాలంటేప్రతివ్యక్తివ్యాయామముయోగాధ్యానం తప్పనిసరిగా చేయా లని సూచించారుధైర్యంగల యువతే దేశా నికి బలంకాబట్టి తనలోని శక్తిని తెలుసుకు ని ధైర్యంగా ముందుకుసాగాలనితన లక్ష్యా న్ని చేరడానికిఎన్ని అడ్డంకులు వచ్చినా వా టిని జయించగలిగే సామర్థ్యం తనలో ఉం డాలని స్వామివివేకానంద చెప్పిన అంశా లను మననంచేసుకోవాలని సూచించారు అనంతరంజిల్లా మానసిక ఆరోగ్య కార్యక్ర మ సామాజిక కార్యకర్త డారాహుల్ మాట్లా డుతూవిద్యార్థుల మానసిక ఒత్తిడి తగ్గిం చేందుకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్య క్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అలాగే ఏఒక్కవిద్యార్థికైనా మానసిక సమస్యల ప ట్ల కౌన్సిలింగ్ లేదామానసిక సమస్యలు ఎ దుర్కొంటున్నవారు ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416ని సంప్రదించాలని తెలిపారు ఈకా ర్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది డా.రాహుల్ డా సచిన్ రాణి సరిత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిజాం అధ్యాపకులు సతీష్ గౌతమి వైశాలి రాధ సాయగౌడ్ తదితరులు విద్యా ర్థులు పాల్గొన్నారు



# దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు



హైదరాబాద్,అక్టోబర్17: దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు, గోండు బెబ్బులి కుమ్రం భీం 84వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆదివాసీ యోధుడు, అరణ్య సూర్యుడు, పోరాటాల పోతుగడ్డ మీద పుట్టిన అడవి తల్లి ముద్దుబిడ్డ అని చెప్పారు. ఉద్యమ బాటలో, ఉజ్వల ప్రగతి దారిలో జల్.. జంగల్.. జమీన్ నినాదమే స్ఫూర్తిగా కొమురం భీం ఆశయాల అడుగు జాడల్లో పయనించామని తెలిపారు. కొండల్లో కోనల్లో వున్న ప్రతి గూడేనికి, తండాకు స్వచ్ఛమైన మంచినీళ్ల సరఫరాతో విష జ్వరాల చావుల నుంచి విముక్తి కల్పించామని వెల్లడించారు. 4 లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై హక్కులు కల్పిస్తూ.. అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేశామని గుర్తుచేశారు. మావనాటే మావరాజ్.. 'మా గూడెంలో మా తండాలో మా రాజ్యం' ఆకాంక్ష స్వరాష్ట్రంలో నెరవేరిందని చెప్పారు. 2,471 గిరిజన పంచాయతీల్లో స్వయం పాలనా జెండా ఎగిరిందని అన్నారు. అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం సముచిత వాటా దక్కేలా గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. 188 గురుకుల పాఠశాలలు, 125 గురుకుల ఇంటర్ కాలేజీలు, 22 గురుకుల డిగ్రీ కళాశాలలతో అడవి బిడ్డల విద్యా వికాసానికి నిబద్ధతతో కృషి చేశామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ తో విదేశీ చదువుల కలలు సాకారం, గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన సీఎంఎస్టీఈఐ స్కీం, ఆ మహనీయుని పేరుతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన కుమరం భీం ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్లు గిరిజన అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. గిరిజన సంస్కృతికి గొప్ప గౌరవమైన సమ్మక్క సారక్క జాతర, నాగోబా, జంగుబాయి, చెంచుల బౌలాపూర్, ఎరుకల నాంచారమ్మ, గాంధారి మైసమ్మ, కొలాం పండుగలకు భారీగా నిధులు విడుదల చేశామని, అధికారికంగా నిర్వహించామని వెల్లడించారు. అస్తిత్వ ఉద్యమాలకు, ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య ప్రేరణ అందించే రణధీరుడు కుమ్రం భీంకు ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు.

# విమానాలకు వరుస బాంబు బెదిరింపులు

## ఎయిరిండియా విమానానికి మళ్లీ బెదిరింపు
## పరిస్థితిని సమీక్షించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ముంబై,అక్టోబర్17: వరస బాంబు బెదిరింపుల ఘటనలు భారత విమానయాన రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. వరసగా నాలుగో రోజు కూడా బాంబు బెదిరింపు వచ్చాయి. ముంబై నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ల్యాండింగ్‌కి కొన్ని గంటల ముందు ఎమర్జెన్సీ సిగ్నల్స్‌ని పంపించినట్లు ఫ్లైట్ ట్రాకర్ ఫ్లైట్ రాడార్ 24 గురువారం తెలిపింది. విమానం 'స్క్వాకింగ్ 7700' కోడ్‌ని పంపించింది. ఇది సాధారణ అత్యవసర పరిస్థితిని తెలియజేస్తుంది. ముంబై నుంచి ఎయిర్ ఇండియా విబమానం గురువారం ఉదయం 7.05 గంటలకు టేకాఫ్ అయింది. తూర్పు ఇంగ్లండ్ మీద ప్రయాణించే సమయంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. విమానం షెడ్యూల్ ప్రకారం లండన్ హీత్రూ విమానాశ్రయంలో మధ్యాహ్నం 12.05 గంటలకు దిగాల్సి ఉంది. 'స్క్వాకింగ్ 7700' విమాన పరిస్థితిని సమీపంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌కి తెలియజేస్తుంది. నాలుగు రోజుల్లో కనీసం 20 విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ రోజు 5 ఎయిర్ ఇండియా, రెండు విస్తారా, రెండు ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ బాంబు బెదిరింపుల అంశంపై నిన్న పార్లమెంటరరీ స్టాండింగ్ కమిటీ సమావేశమైంది. దీనికి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ, డీజీసీఏ అధికారులతో ఆ శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు సమావేశమయ్యారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రయాణీకులు భద్రతే తమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ఈ ఘటనలపై సమగ్ర నివేదిక పంపాలని పౌర విమానయాన మంత్రిత్వ శాఖను హోం మంత్రిత్వ శాఖ కోరింది.

# 23వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం

## కీలక అంశాలను చర్చించనున్న కేబినేట్

హైదరాబాద్,అక్టోబర్17: ఈ నెల 23వ తేదీన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. ఈ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.
ఆ రోజు సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించనుంది. హైడ్రా ఆర్డినెన్సుకు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసా అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయా శాఖల నుంచి వివరాలు సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ నెలాఖరున అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో హైడ్రాపై జోరుగా చర్చ సాగుతోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చేస్తూ హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. పేదలు ఇళ్లు కోల్పోతున్నారంటూ ప్రతిపక్ష నేతలు హైడ్రాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అయినా, ప్రభుత్వం ఈ విషయంపై వెనక్కు తగ్గడం లేదు. అటు, రాజకీయ ప్రకంపనల మధ్యే ప్రభుత్వం తాజాగా హైడ్రాకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు ఓఆర్ఆర్ వరకూ ఉన్న 27 పురపాలికల్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, విపత్తు నిర్వహణకు అవసరమైన అధికారాలను కట్టబెట్టింది. ఈ ఆదేశాలతో జీహెచ్ఎంసీకి చెందిన రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ బాడీలు, బహిరంగ ప్రదేశాలు, పబ్లిక్ పార్కులు వంటి ఆస్తులను ఆక్రమణకు గురి కాకుండా హైడ్రా రక్షించనుంది. 'జీహెచ్ఎంసీ చట్టం - 1955' కింద అవసరమైన అధికారాలను హైడ్రాకు అప్పగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రూ. 1200 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు

## మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు

ముంబయి,అక్టోబర్17: మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది. ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడించింది. జల్‌గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడింది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్‌కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది. ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది. 2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై విచారణ కొనసాగుతోంది.

# ఘనంగా కొమురం భీమ్ వర్ధంతి

కొమురం భీం,అక్టోబర్17: భూమికోసం, భుక్తి కోసం, ఆదివాసి హక్కుల కోసం, నిజాం రజాకర్ల నియంతృత్వంపై పోరాడి అమరుడైన మన్యంవీరుడు కొమరం భీంనకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా నివాళులర్పించారు. గురువారం కొమరం భీం జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్‌లో ఐటీడీఏ 84వ వర్ధంతి సభను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కొమురం భీం జిల్లా, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు, ఎంపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమరం భీం ఆశయాల సాధనకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొమరం భీమ్ అసువులు బాసిన జోడేఘాట్‌లో కొమరం భీమ్ మనవడు సోనేరావు, ఆయన వంశస్థులు ఉదయం నుండే సంప్రదాయ ఆదివాసీ పూజలు నిర్వహించారు. ఆదివాసుల ఆరాధ్య దైవం పెర్సపెన్, గోండు వంశం ఆచారాల మేరకు పూజలు చేశారు. కొమరం భీం పోరాట గాథలను స్మరించుకున్నారు. భీమ్ మృతి చెంది 84 ఏళ్ళు గడుస్తున్నా? పాలకులు కొమరం భీమ్ ఆశయాలను నెరవేర్చడం లేదని అన్నారు. పోడు భూముల పట్టాల కోసం, అడవిలో హక్కు కోసం మరో ఉద్యమాలకు సిద్ధం కావలసి వస్తుందని గిరిజన నేతలు పేర్కొన్నారు. జోడేఘాట్ వర్ధంతి సభ సందర్భంగా ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, వివిధ పార్టీల నాయకులు గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఆసుపత్రులలో అవసరమైన పరికరాల ప్రతిపాదనలు రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ చర్యలు
- జిల్లాలోని ఆసుపత్రులలో కల్పించాల్సిన సౌకర్యాలు అవసరమైన వసతులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -17 అక్షరం న్యూస్

రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో నూతనంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న పి.హెచ్.సి లు, సబ్ సెంటర్ల పరిధిలో రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన పరికరాలు, సామాగ్రి, మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేసి నివేదికను సమర్పించాలని, అవసరమైన నిధులను కేటాయించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు.

మన జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సి లకు గాను ఇప్పటి వరకు 8 పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగిలిన పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా 3 ఆరోగ్య సబ్ సెంటర్ల ఉన్న ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ మరో 25 ఆరోగ్య సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని, దీనికి పాటించాల్సిన అంశాలు, అవసరమైన సామాగ్రి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న సామాగ్రి,ఏక్కడ అవసరమైన వైద్య పరికరాల పై కూడా నివేదిక తయారు చేయాలని, క్రమ పద్ధతిలో మంజూరు చేసి అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మహా వాల్మీకి మహర్షి జయంతి

- చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కౌన్సిలర్లు మరియు ఆఫీసు సిబ్బంది ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రామాయణం రచించి ఆదికవిగా పేరు ప్రఖ్యాతలుగాంచిన వాల్మీకి సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారు కాబట్టి ఆయనకు ఆదికవి అని బిరుదు కూడా ఉందని అన్నారు వాల్మీకి రచించిన రామాయణాన్ని మతపరమైన ప్రాముఖ్యత మాత్రమే కాదని జీవితంలో నైతిక ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగాను గుర్తింపు ఉంది అని అలాంటి గ్రంథాన్ని అందించిన మహా ఆదికవి వాల్మీకి మహర్షికి నివాళులర్పించడం శుభసూచకమని కొనియాడారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తూముల శుభాష్ బొంకురి భాగ్యలక్ష్మి సన్నీ పాగాల సోనీ శ్రీకాంత్ తాడూరి పుష్పకళ శ్రీమాన్ టిపిఎస్ వినయ్ జేఏఓ నాగవేణి జూనియర్ అసిస్టెంట్ రామకాంత్ అనిల్ సానిటరి ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -17 అక్షరం న్యూస్

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. లిరామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారులి మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని కలెక్టర్ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుదైక కుటుంబం అనే భావన రామాయణంతో ముడిబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు ప్రకాష్ సునీత ,పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ కి మాతృ వియోగం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 17 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచెర్ల గ్రామనికి చెందిన భూపాల పల్లి జిల్లా ఎస్.ఐ జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృతమ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది.ఈమెకు భర్త, పెద్దకుమారుడు జంగిలి సురేష్,రెండో కుమారుడు జంగిలి శ్రీనివాస్ ఉన్నారు. అంత్యక్రియలు గ్రామంలో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు గంట వెంకట రమణా రెడ్డి,అరెల్లి కొమురయ్య గౌడ్,కొట్టే సందీప్,కొలిపాక సత్తయ్య, పీవీరావు, తన్నీరు ప్రదీప్,పాలేటి రవి, తాటి.రవీందర్,బంక్ మల్లేష్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి 20 లక్షల చెక్కు పంపిణి...



**భీమా తప్పకుండా చేసుకోవాలి - చిట్కూల్ ఏపీజీవీబీ మేనేజర్ చెంపాలాల్**

మెదక్ బ్యూరో, కౌడిపల్లి, అక్టోబర్ 17(అక్షరం న్యూస్):

ప్రతీ ఒక్కరూ భీమా చేయించుకుంటే కుటుంబాలకు ఎంతో ఆసరా ఉంటదని చిలిపిచ్చేడ్ మండలం చిట్కూల్ మాంజిరా గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చెంపలాల్ పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లి మండలం కూకుట్లపల్లి గ్రామంలో బాధిత రైతు కుటుంబానికి 20 లక్షల చెక్కు అందజేశారు. రైతు కుటుంబానికి 20 లక్షల భీమా చెక్కు అందగజేసిన చిట్కూల్ ఏపీజీవీబీ అధికారులు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ... గత సమత్సరం కౌడిపల్లి మండలం కూకుట్లపల్లి గ్రామానికి చెందిన చింతల లక్షమయ్య ప్రమాద్దవాషత్తు మృతి చెందారు... మృతుని భార్య నామిని చింతల భూమవ్వ కు 20 లక్షల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో రిజినల్ మేనేజర్ ఉదయ్ కిరణ్, అడ్వాన్స్ మేనేజర్ రాజాక్ పాషా

## విద్యుత్ సమస్యలు దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం


**ఎన్ పి డి సి ఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ ఇ బొంకూరి సుదర్శన్**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 17 అక్షరం న్యూస్:

విద్యుత్ సమస్యలు తమ దృష్టికి వస్తే తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందని ఎన్ పి డి సి ఎల్ పెద్దపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ బొంకురి సుదర్శన్ అన్నారు. గురువారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి రాగా తెలుసుకున్నారు. అలాగే పాత ఎల్టి లైన్ తరచుగా తెగిపోనుందని పలువురు ఎస్ ఈ దృష్టికి తీసుకువచ్చారు. దాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ ఉన్న పాత ఎల్ టి లైన్ స్థానంలో కొత్త వైర్ వేయడం జరుగుతుందని సుదర్శన్ తెలియజేశారు. ప్రజలు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అటువంటి సమస్యలను తమ సిబ్బందిచే వెంట వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి పొలం బాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని స్పష్టం చేశారు. గ్రామాల్లో పోలపై వైర్లు లూప్ ఉన్నచో తమ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే తమ ధ్యేయమని ఎస్ ఈ ,అన్నారు. లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మరికొన్ని సబ్స్టేషన్లు వేయడం జరుగుతుందని అలాగే ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచడం జరుగుతుందని అన్నారు. గృహలక్ష్మి అర్హులైన వారందరికీ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయన వెంట టెక్నికల్ డిఈ బి. రవి, సబ్ ఇంజనీర్ సతీష్, లైన్ మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్స్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎండి రహీముద్దీన్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 17 అక్షరం న్యూస్:

రామగుండం డివిజన్ ఓసీపీ 2 లో ఫోర్ మెన్ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ఎండి రహీముద్దీన్ తన యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్ ను హెచ్ ఆర్ డి లో జాయిన్ అయినప్పుడు సబ్మిట్ చేసి తిరిగి తీసుకోవడానికి ఏప్రిల్ నెల 2024లో హెచ్ఆర్డీకి అప్లికేషన్ పెట్టుకున్న నాలుగు నెలలు గడిచిన ఎలాంటి సమాధానం తెలుపకపోవడంతో ఆగస్టు నెలలో గ్రీవెన్స్ ఆర్జీ 3 రీజన్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో నా యొక్క అభ్యర్థనను పొందుపరిచాను వెంటనే డైరెక్టర్ న ఎం వి కె శ్రీనివాస్ స్పందించి హెచ్ఆర్టి డిపార్ట్మెంట్ కు ఫోన్ చేసి నా యొక్క సర్టిఫికెట్లను వెంటనే వెతికి అప్పగించాలని తెలుపగా విచ్ ఆర్ డి ఇంచార్జ్ ఫోన్ చేసి నా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. నా సర్టిఫికెట్లు నాకు ఇప్పించడానికి కృషి చేసిన గ్రీవెన్స్ చైర్మన్, సభ్యులకు అలాగనే హెచ్ఆర్డి హెడ్ కి ఎండి రహీముద్దీన్ గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని 106 మంది లబ్ధి దారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి షైలెందర్ రెడ్డి ఆద్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మెరుగు మురళి గౌడ్, బొప్పు తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి రవి, గోపతి నరేష్, వేల్పుల రవి, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కనీస రాజకీయ అవగాహన లేకనే యూనియన్ల విలీనంపై విమర్శలు



జ్యోతి నగర్ అక్టోబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

నేడు కొంతమంది రాజకీయ అవగాహన లేక,విశాల కార్మిక ఉద్యమాన్ని గుడ్డి ద్వేషంతో వ్యతిరేకించే కొన్ని కుహనా శక్తులు టియుసిఐలో ఐఎఫ్టియు విలీనంపై కార్మిక వర్గాన్ని గందరగోళపరిచే విధంగా మసిబూసి మారేడు గాయ చేసే విధంగా తమ అతి తెలివిని ప్రదర్శించే విధంగా విమర్శలు చేశారు వీటిని మేము తీవ్రంగా ఖండిస్తున్నమని ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ తెలిపారు. టి యు సి ఐ లో ఐఎఫ్టియు విలీనం పై అన్ని విషయాలను చాలా క్లుప్తంగా మా కరపత్రంలో కూడా వేసాం. విమర్శలు చేసే ముందు మా కరపత్రాన్ని చదువుకోవాలని రాజకీయ అవగాహనను పెంపొందించుకోవాలని తెలియజేస్తున్నాం. అయినప్పటికీని మరొక్కసారి పత్రికాముఖంగా మా యొక్క విషయాలను తెలియజేస్తున్నాం.

జాతీయోద్యమ కాలంలో 1922లో ఏఐటీయూసీ ఏర్పడింది. 1947లో ఐఎన్టిఈసి ఏర్పడింది. 1967 దాకా ఏఐటీయూసీ వారసత్వాన్ని కొనసాగించాం. రాజకీయ లక్ష్యం దేశ స్వభావం అవగాహనలో వచ్చిన మార్పులతో 1978లో ఐఎఫ్టియు సంస్థ ఏర్పడింది. నాటి నుండి నేటి వరకు ఐఎఫ్టియు అనుబంధంగా వివిధ కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకున్నాం. 26 రంగాల కార్మిక చట్టబద్ధ యూనియన్లను అనుబంధం చేశాం. లక్షమంది కార్మికులకు సభ్యత్వాన్ని ఇచ్చాం. ఒక బలమైన కార్మిక ఉద్యమాన్ని బీడీ భవనా ఆటోమోటివ్ కేజీబీవీ హమాలీ మిల్ గోదాం వర్కర్స్ గ్రామపంచాయతీ సింగరేణి తదితర రంగాలలో నిర్మించే కృషి కూడా కొనసాగుతున్నది.అయితే ఐ ఎఫ్ టి యు ఏర్పాటు నాటి దేశ స్వభావం రాజకీయ దృక్పథం పై అంతర్గతంగా చర్చ సాగుతున్నది. మారుతున్న కాలమాన పరిస్థితులను అన్వయించుకోవడం ద్వారా పెట్టుబడిదారీ వర్గాల దోపిడీపై పోరాడాల్సి ఉన్నది. శాస్త్రీయమైన రాజకీయ లక్ష్యాలను ఏర్పరుచుకోవలసి ఉన్నది.

ఈ నేపథ్యంలోనే 2022 ఫిబ్రవరి 22 నుంచి జాతీయ కమిటీతో విడివడి స్వతంత్రంగా మెజార్టీ రాష్ట్ర కమిటీగా కొనసాగుతున్నది. రెండు సంవత్సరాలుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధంగా ఐఎఫ్టియుగా ఉన్న నిర్మాణాలను ప్రతిష్టపరుస్తూ విస్తవిస్తూ కొనసాగుతున్నాం. ఈ క్రమంలో దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల అణిచివేత దోపిడీ పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వచ్చాయి ఆర్థిక దోపిడీఏ కాకుండా మత ఉన్మాద దృక్పథంతో పాసిస్తూ విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. కార్మిక వర్గ ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి దేశవ్యాప్త సంఘ నిర్మాణానికి ఐ ఎఫ్ టి యు పరితపించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాప్త కార్మిక సంఘం కోసం అన్వేషించింది. తమిళనాడు మహారాష్ట్ర కర్ణాటక గుజరాత్ బెంగాల్ బీహార్ ఢిల్లీ పంజాబ్ తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత రంగాలలో పనిచేస్తున్న టి యు సి ఐ, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మన దృష్టికి వచ్చింది. దేశవ్యాప్త నిర్మాణానికి ఐఎఫ్టియును టీయూసీఐలో విలీనం చేయాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తీర్మానించారు. దానిలో భాగంగానే అక్టోబర్ 20వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభను ఏర్పాటు చేశాం.

జరిగిన విషయాలు ఈ విధంగా ఉంటే కొంతమంది విలీనాన్ని జీర్ణించుకోలేని వారు, బూర్జువా సంఘాలను కొనుక్కొని దానికి పేర్లు మార్చి చరిత్ర కలిగిన పోరాట సంఘాన్ని తగిలించి పోరాట నాయకులుగా పోజులు పెడుతున్న వారికి ఈ విలీన సభ ద్వారా బలమైన కార్మికోద్యమ నిర్మాణం ద్వారా సమాధానం చెప్పబోతున్నాం. మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దుకై సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాల జీవో సవరణకై రాబోయే పాసిస్తూ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన బాధ్యత అన్ని కార్మిక సంఘాలపై కార్మిక వర్గంపై ఉందని ఆ దిశగా ముందుకు సాగాలని ఆయన కోరారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించండి

**- జిఎం కోరిన టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 17 అక్షరం న్యూస్:

ఆర్జి-3 డివిజన్ సెంటినరీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్జీ-3 ఏరియా టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి సాంబయ్య ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావునీ కోరారు. సెంటినరీ కాలనీలో తాగునీరు సమస్య గత మూడు నెలలుగా ఎక్కువగా ఉన్నది తెలంగాణ పండుగలు అయినా బతుకమ్మ దసరా పండుగ అప్పుడు కూడా క్వార్టర్లోకి సింగరేణి కార్మికుల కుటుంబాలకు ఆర్జీత్రీ యాజమాన్యం సరియైన విధంగా తాగునీరు సరఫరా చేయలేకపోయిందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నప్పటికీ ఇక్కడున్న యాజమన్యం పూర్తిస్థాయిలో కార్మికుల సమస్యలను పరిష్కరించలేక పోతుందన్నారు. కాలనీలోని క్వార్టర్లలో నీటి సరఫరా ఇవ్వకపోవడం వలన కార్మికుల కుటుంబ సభ్యులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. రెసిడెన్షియల్ కమిటీ తోటి అధికారులు పాదయాత్ర చేసి కాలనీ సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఆర్జీ- 3 జీఎం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని, లేనిచో కాలనీ మహిళల తోటి ఖాళీ బిందెలతో ఆర్జీత్రీ జిం ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెక్కరించారు.

## రామగుండం-3 ఏరియాలో వాల్మీకి జయంతి





రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 17 అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారంనాడు జి.యం. కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం మాట్లాడుతూ కృషి ఉంటే బందిపోటు దొంగ కూడ సంస్కరించబడి మహర్షిగా మారుతారని, అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి జరుపుకుంటామన్నారు. మహర్షి వాల్మీకి మొదట్లో ఒక బందిపోటు దొంగ అని. తదుపరి నారద మహర్షి ద్వారా రామమంత్రాన్ని ఉపదేశంగా పొంది మహర్షిగా మారాడని అన్నారు. సంస్కృతం భాషలో మూల రామాయణాన్ని 24000 శ్లోకాలు, ఏడు ఖండాలుగా రచించారన్నారు. వారి జీవితం నుండి మనిషి ఎలా పరివర్తన చెందాలో నేర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి గ్రంధి శ్రీనివాసరావు, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, ఇతర విభాగాధిపతులు పి.శ్రీనివాసులు, బి.రాజేంద్రకుమార్, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, పి.రాజారెడ్డి, కె.ఐలయ్య, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, జి.యం. కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ లోని మహర్షి హై స్కూల్ గుర్తింపు రద్దు

**జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్**





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /, అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ లో ఉన్న మహర్షి హై స్కూల్ గుర్తింపు రద్దు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ముస్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి అందించిన నివేదిక ప్రకారం నర్సరీ చదువుతున్న చిన్నారి మనోజ్ఞ,తండ్రి పేరు భూమయ్య ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు టైర్ కిందపడి అక్కడికక్కడే మరణించిందని, ఈ సంఘటన స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్, మహర్షి హై స్కూల్ మేనేజ్మెంట్ నిర్లక్ష్యపు వైఖరి కారణంగా జరిగిందని తేలింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రతి పాఠశాలకు తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, పి.డబ్ల్యూ.డి శాఖ నుంచి భవన స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ ఉండాలని, మహర్షి హై స్కూల్ మేనేజ్మెంట్ పేర్కొన్న సర్టిఫికెట్లు సబ్మిట్ చేయలేదని అన్నారు. పాఠశాల వాహనం పార్కింగ్ , మెయింటెనెన్స్ అంశంలో రవాణా శాఖ జారీ చేసిన మెమోలోని సూచనలు , మార్గదర్శకాలను మహర్షి హై స్కూల్ యాజమాన్యం పాటించలేదని, పిల్లల రవాణా సమయంలో స్కూలు యాజమాన్యం పాటించాల్సిన జాగ్రత్తలు సైతం పాటించడంలో వైఫల్యం చెందారని, దీని కారణంగా ఒక పసి ప్రాణం చిన్నారి ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని అన్నారు. మహర్షి హై స్కూల్ కు సరైన బిల్డింగ్ అనుమతులు సర్టిఫికెట్ లేవని , రవాణా సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు పాటించడం లేదని, పాఠశాలలోని పిల్లలకు సిబ్బంది ప్రాణాలకు ఉన్న ముప్పును దృష్టిలో ఉంచుకొని ముస్తాబాద్ లోని మహర్షి హై స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## జడ్పీ సిఇవోను కలిసిన ఎంపీడీవోలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 17: జనగామ జడ్పీ రెగ్యులర్ నూతన సిఇవోగా భాధ్యతలు స్వీకరించిన మాధురి షాను డిప్యూటీ సిఇవో సరితతో పాటు పలువురు ఎంపీడీవోలు గురువారం జడ్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.జలంధర్ రెడ్డి, రఘునాథపల్లి ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, బచ్చన్నపేట, నర్మెట, పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్ ఎంపీడీవోలు మల్లిఖార్జున, అరవింద్. రాములు, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), అక్టోబరు 17: అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంకు ఎదుట బ్యాంకుకు వచ్చే ప్రజలకు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకతపై పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బ్యాంకులకు వెళ్లి డబ్బులు డ్రా చేసి వాటిని తీసుకెళ్తున్న క్రమంలో చుట్టు పక్కల ఎవరైన అపరిచిత వ్యక్తులు ఉన్నారా అని జాగ్రత్తగా గమనించాలని ప్రజలకు సూచించారు. కొందరు తెలివిగా ప్రజలతో ఉన్నట్టే ఉండి దృష్టిని మరల్చి డబ్బులు కాజేసి అవకాశముందని తెలిపారు. ప్రజలు బ్యాంకు నుండి డబ్బులు తీసుకెళ్తున్నప్పుడు చుట పక్కల అపరిచిత వ్యక్తులు ఎవరైనా మిమ్మల్ని అనుసరిస్తున్నట్లు అనుమానం కలిగితే వెంటనే 100కు గాని, పోలీస్ స్టేషన్ కు గాని ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది. ప్రజలు పాల్గొన్నారు

# రేషన్ డీలర్ మాయ ..లబ్ధిదారుల నుండే బియ్యం కొనుగోలు..

- **దళారులతో కలిసి అక్రమ వ్యాపారం**
- **పట్టించుకోని రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులు**



%రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలకు కనీసం రెండు పూటల ఆహారం అందించాలనే తలంపుతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చిన విషయం విదితమే. అయితే రేషన్ డీలర్ల ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేయాల్సి ఉండగా సంబంధిత వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పలు అక్రమాలకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలు కంటే కొసరు ముద్దు అన్నట్లుగా పేదలకు అందాల్సిన ఫలాలు డీలర్లు, మిల్లర్లు పొందుతున్నారు. ప్రతీ నెల మొదటి తేదీన సివిల్ సప్లై గోదాముల ద్వారా నిర్దేశిత రేషన్ షాపులకు టంచన్గా బియ్యం సరఫరా చేస్తారు. అయితే స్టాక్ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన రెవిన్యూ అధికారులు నిర్లక్ష ధోరణితో వ్యవహరిస్తున్న కారణంగా ఈ బియ్యం పక్కదారి పడుతున్నట్లు తెలుస్తుంది. వేలు ముద్ర తీసుకోని నగతు వారికీ అందచేసి. దళరులకు ఆటో లలో అధిక ధరకు విక్రయించే తంతు కొనసాగుతుంది మండలం లోని ఓ గ్రామం లో రేషన్ షాపుకు వచ్చే మహిళలకు నేరుగా బియ్యానికి బదులు నగదు చెల్లిస్తూ సొమ్ము చేసుకుంటూనే నిల్వ ఉన్న బియ్యం దళరులకు తరలించి ప్రతినెల భారీగా అక్రమంగా ఆర్జిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి ఇంత జరుగుతున్న సంబంధిత రెవెన్యూ, పౌర సరఫరా శాఖ అధికారులు తనిఖీలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప తనిఖీ చేసే పరిస్థితి లేదు. అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారించడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డీలర్లు ప్రతి నెల సంబంధిత అధికారులకు అందుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ ప్రాంతంలో జరుగుతున్న రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని పేదలకు అందాల్సిన బియ్యాన్ని సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరూ కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. రామాయణాన్ని రాసి సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తింపు పొందిన మహనీయుడని తెలిపారు.. ప్రతి మనిషిలో మంచి, చెడు రెండూ ఉంటాయని... చెడును దరికిరానివ్వకుండా మంచి మార్గంలో నడిచేవారు మహర్షులవుతారని పేర్కొన్నారుకృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమం లో స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు

## వారధి ఫౌండేషన్ కాంపిటీ షన్ లో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన అవునూర్ విద్యార్థులు





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

వారధి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్యువల్ స్టూడెంట్స్ కాంపిటీషన్ ఈవెంట్ - 2024 పోటీలో ఉన్నత పాఠశాల, ఆవునూరుకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. "కుటుంబాన్ని సంరక్షించే పనికి మహిళలకు వేతనం చెల్లించవచ్చా! వివరించండి." అనే అంశంలో జరిగిన వ్యాసరచన (గ్రూపు) పోటీలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని ఎండీ . బుష్రా, ఏర్పుల దేవిక, బత్తుల నిఖిల్ సాయి లు పొందారు."చిన్న కుటుంబం ఒక వరం శాపం కాదు, ఉమ్మడి కుటుంబంతో విభేదించండి." అనే అంశంపై డిబేట్ (గ్రూప్) పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని బండి అశ్విత, గంగాడి స్నేహిత, రేగుల సాహితీలు పొందారు.ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రు 12,000 వేల రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రం, ద్వితీయ స్థానాన్ని పొందిన ఒక్కొక్కరికి రు 10,000 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్ర%శీ%, గైడ్ టీచర్ కి ప్రశంసా పత్రం లను వారధి ఫౌండేషన్ అందచేసారు.

రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా నిర్వహించిన ఆన్లైన్ మీటింగ్ కి స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ వీవీఎస్ లక్ష్మణ్ ముఖ్యవక్తగా హాజరై 33 జిల్లాల్లో ప్రథమస్తానంలో నిలిచి రాష్ట్రస్థాయి లో పాల్గొన్న విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. ఈ ఆన్లైన్ సమావేశానికి తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ నరసింహరెడ్డి న్యాయ నిర్ణీతలు గా వ్యవహరించారు బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులకు, గైడ్ టీచర్ ఆడెపు గణేష్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా విద్యాధికారి రమేష్ తమ జిల్లా కార్యాలయానికి పిలిపించి రాష్ట్రస్థాయిలో జిల్లాను నిలిపినందుకు ప్రత్యేకంగా విద్యార్థిని విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ ను అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి

**బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పటు చేయక అకాల వర్షానికి అరుగాలం శ్రమించిన కష్టం పంట నెలపాలైందని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రం లో తెరాస శ్రేణులతో కలిసి పత్రిక సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది.అని,ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి నానా కష్టాలు పడాల్సిన దుస్థితి ఏర్పడుతున్నది అన్నారు . ప్రతి గింజా కొంటామని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇటు ప్రభుత్వం, అటు అధికారులు ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని. ఇప్పటికి కొనుగోలు కేంద్రాలు ఏర్పటు చేయలేదని అన్నారుప్రభుత్వం రైతులను ఇంత గోస పెట్టవద్దని, వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ఎక్కడికక్కడ ముమ్మరం చేయాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాళ్ల రాజు ,గుండవేని సతీష్,కంచం నర్సింలు, దోరగొల్ల బాలెళ్ళు రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు

## నేత్రపర్వంగా శ్రీ శివ కేశవుల రథోత్సవాలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ శివ కేశవుల ఆలయాల్లో ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారము స్వామివారి రథోత్సవాలను అంగ రంగా వైభవోపేతంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి రథాలను కరసేవతో పురవీధుల్లో ముందుకు సాగుతూ శివ కేశవుల హరిహర నామస్మరణతో హోరెత్తిస్తూ శోభయాత్ర నిర్వహించారు. పురవీధుల్లోకి తరలి వచ్చిన స్వామివారి రథాలకు మహిళలు మంగళ హారతులతో నిరాజనం పలికి ఊరంతా పాడిపంటలతో నిలసిల్లాలని మొక్కుకున్నారు. దీనికి ముందుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవతామూర్తులను అర్చకులు విజయసారథి పంతు రథంపై ప్రతిష్టించారు. అర్చకులు పోతు కూచి పార్థసారథి పంతులు హరీష్ శర్మ పంతులు శ్రీ ఉమామహేశ్వరుల దేవతామూర్తులను రథం పై ప్రతిష్టించారు. ఆలయ చైర్మన్ దేవయ్య, కోశాధికారి ఆగుల్ల రాజేశం, ఆలయ ప్రతినిధులు మాజీ జెడ్పిటిసి మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, రాచమడుగు సంతోష రావు, దోరగొల్ల బాలయ్య, టి రాజు, కూర బిక్షపతి, కూర సంతోష్, రామచంద్ర కోడె శ్రీను, కుమ్మరి రామచంద్రం, మిడిదొడ్డి శరయ్య, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆరుట్ల మహేష్, బండారు సత్తయ్య, భక్తులు పాల్గొన్నారు

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -17(అక్షరం న్యూస్ )

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి ముస్తాబాద్ మండల కేంద్రంలో, పోతుగల్ ధాన్యం సెంటర్లలో ఉన్న వడ్లు కొట్టుకుపోవడంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షానికి రైతులు ఎవరు అధైర్య పడవద్దని,తడిసిన ప్రతి గింజను కొంటుంది అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని టార్పాలిన్ లు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నమన్నారు. పంట నష్ట పరిహారం పై ప్రభుత్వం కు నివేదిక పంపించి ఆదుకుంటామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీల ప్రశాంత్ కేకే యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్ తాళ్ల విజయ్ రెడ్డి చికోడు గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ యారటి కరుణాకర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి మిడిదొడ్డి భాను మామిండ్ల ఆంజనేయులు ఈరవేని శ్రీనివాస్ మిడిదొడ్డి దేవయ్య మెరుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## బోనస్ ఇప్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లు

- **ప్రైవేటు సెక్యూరిటీ గార్డు ల సమస్యలను పరిష్కరించాలి.**
- **సెక్యూరిటీ గార్డు ల సమావేశంలో ఎం.ఎ.గౌస్.**



జ్యోతి నగర్ అక్టోబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా బోనస్ ను ఏఐటియుసి యూనియన్ ఇప్పించినందుకు సెక్యూరిటీ గార్డు లు హర్షం వ్యక్తం చేస్తున్నారని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి లో ఎన్నడు లేని విధంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని, వారికి వేతనాలు పెంచాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళగా యాజమాన్యం స్పందించి ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా బోనస్ ఇవ్వడానికి అంగీకరించిందని, ఇది ఏఐటియుసి యూనియన్ కృషి వల్ల సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా బోనస్ అక్టోబర్ 9 నుంచి యాజమాన్యం కాంట్రాక్టర్ ల ఖాతాలో జమ చేయడం జరిగిందని, కాంట్రాక్టర్ లు కార్మికులకు చెల్లిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్జీ వన్ ఏరియా లో ఇంకా నర్సరీ లో పని చేసే వారికి, కొన్ని జోన్ లలో పని చేసే కార్మికుల కు లాభాల్లో వాటా బోనస్ జమ కాలేదని, వారికి కూడా ఆర్జీ వన్ అధికారులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు ల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లింపులు చేయాలి...!

- **ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూ ఉన్న గురుకులాలు సమస్యలు విస్మరించడం సరికాదు.**
- **తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకోని సమస్య పరిష్కారం చేయాలి.**

**ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్.**




రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, అక్టోబర్ - 17 (అక్షరం న్యూస్):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు అద్దె చెల్లించాలని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల యాజమానులు గత 12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని అద్దె చెల్లించకపోవడంతో తాము ఇబ్బందులు పడాల్సి వస్తుందని,చేసేది ఎమి లేక తాళాలు వేస్తున్నామని అంటున్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలకు యాజమాన్యాలు తాళాలు వేశారు. సుమారు 9 నెలలుగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ భవనాల యజమానులు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, హాస్టళ్లకు తాళాలు వేశారు. దీంతో దసరా సెలవుల అనంతరం పాఠశాలలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఒక్కప్రక్క ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే ఉన్న గురుకులాలు సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో తాళాలు వేయడం తో మరింత సమస్యలు తీవ్రతరం అవుతాయని తక్షణమే సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సామల్ల సాయి భరత్, కడారి శివ, నాయకులు అఖిల్, జోష్ , చందు, సాయి కుమార్, ప్రభాస్, విజేంద్ర, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ హాస్ పైస్ పాలియేటివ్ కేర్ దినోత్సవం



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 17 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ కేంద్రంలో ప్రపంచ హాస్ పైస్ మరియు పాలియేటివ్ కేర్ దినోత్సవం నిర్వహించడం జరిగింది డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ఈసందర్భంగా కేక్ కట్ చేసి కేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు ఈ సంవత్సరం థీమ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కార్యక్రమముపై తీర్మానం చేసి పది సంవత్సరములు పూర్తి అయిన సందర్బంగా ఈసంవత్సరం థీమ్%-%టెన్ ఇయర్స్ సిన్స్ ద రెజెల్యూషన్ హౌఆర్ వుయ్ డూయింగ్ గా నిర్ణయించడం జరిగింది అని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్ పైస్ మరియు పాలియేటివ్ కేర్ అనగా అవసాన దశ రోగుల నిలయము మరియు ఉపశమన సేవలు అని అన్నారు ఈ కార్యక్రమములో చికిత్స లేని రోగాలకు మరియు జీవిత చరమాంకంలో ఉన్న బాదితులకు రోగ లక్షణాలకు చికిత్స అందించి ఉపశమనం కలిగించుట మరియు వారి బాధలను తగ్గించుట చివరి దశలో ఆలన ఆధరణ మరియు సేవలను అందించి మానసిక ఉల్లాసాన్ని కల్గించడం ఆ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు ఈసందర్భంగా పాలియేటివ్ కేర్ లో పనిచేయుచున్న డాక్టర్స్ ను మరియు సిబ్బందికి అవసాన దశ రోగులను అతిథులుగా భావించి సేవలు అందించాలని వారితో అప్యాయంగా మాట్లాడాలని తగిన చికిత్స అందించాలని సూచించారు ఈ కార్యక్రమములో డా.ఆర్.రాజమౌళి ప్రోగ్రామ్ అధికారి ఎన్ సిడి. డా రవిందర్ ఆర్.ఎమ్ ఒ.డా.రవిసింగ్, డిప్యూటి డిఎమ్ హెచ్ ఒ డా. కె.వి సుధాకర్ రెడ్డి ప్రోగ్రామ్ అధికారి ఎన్.టి.ఇ.పి డా.బి.శ్రీరాములు డిప్యూటి డిఎమ్ హెచ్ ఒ డా.హరికిషన్ సింగ్ పాలియేటివ్ కేర్ వైద్యాదికారి శ్రీ యస్.వెంకటేశ్వర్లు డిప్యూటి డెమో శ్రీ ఎ.మధుసూదన్ జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు పాలియేటివే కేర్ సిబ్బంది పాల్గోన్నారు.

## పెండింగ్ భూ సేకరణ వేగవంతం చేసేందుకు చర్యలు

- **అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
- **పెండింగ్ భూసేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-17 అక్షరం న్యూస్

జిల్లాలో వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల నిర్మాణానికి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పరిష్కారమ య్యేలా చూడాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పెండింగ్ భూసేకరణ అంశం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్లి మాట్లాడుతూ, కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జి భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్టిపిసి సంస్థ అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో యాష్ పౌండ్ నిర్మాణానికి అవసరమైన 606 ఎకరాల సర్వేలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధర్మారం మండలంలో నీటిపారుదల శాఖకు సంబంధించి చేపట్టాల్సిన పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిధులు త్వరగా వచ్చేలా ఫాలో అప్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్...!



రాజన్న సిరిసిల్ల/వేములవాడ, అక్టోబర్ - 17 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా గురువారం రోజున చందుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చదువుతో పాటు కళల పై ఆసక్తి పెంచుకోవాలి

- **అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
- **కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-17 అక్షరం న్యూస్

విద్యార్థులు చదువుతోపాటు వివిధ సాహిత్య కళలపై ఆసక్తి పెంచుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో , ఎంఆర్సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించారు.కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీలో భాగంగా విద్యార్థులకు సాంప్రదాయ నృత్యం, జానపద నృత్యం ,చిత్రలేఖనం, వాయిద్య పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్లి మాట్లాడుతూ, కళలు సృజనాత్మకతను పెంచుతాయని మనలో దాగి ఉన్న కళలను బహిర్గతం చేయడానికి ఇలాంటి వేదికలు ఉపయోగపడతా యని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు కళల పై కూడా ఆసక్తి పెంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా విద్యా శాఖ అధికారి మాధవిలి మాట్లాడుతూ కళా ఉత్సవ పేరిట సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడి ఢిల్లీలో జాతీయ స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు.

ఏఎంఓ డాక్టర్ పీఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 17 అక్షరం న్యూస్: మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో వ్యవసాయ భూములకు వెళ్లే రహదారులు ఇబ్బందికరంగా ఉన్నాయి అని రైతులుమాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో ఎస్డిఎఫ్ నిధులను సాంక్షన్ చేయడంతో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ గురువారం వెన్నంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి ప్రారంభించడం జరిగింది.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 17/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు నార్సింగి మున్సిపల్ ఆఫీస్ లో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. రామాయణం మహానుభావుడు మహర్షి వాల్మీకి అని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి, మేనేజర్ యోగేష్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అకౌంటెంట్ కృష్ణయ్య, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిస కుటుంబాన్ని పరామర్శించిన .. మాజీ ఎమ్మెల్యే దాసరి



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 17 అక్షరం న్యూస్ : మండలంలోని గంగారం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి కొక్కిస రవీందర్ గౌడ్ ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది. గురువారం పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతునికి గల కారణాలు అడిగి తెలుసుకుని తమంత వెంటనే ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ కుమార్, వొడ్నాల శ్రీనివాస్, నిదానపురం దేవయ్య బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో ఇంద్రయజ్ఞం గ్రంథం ఆవిష్కరణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 17/ అక్షరం న్యూస్ : హైదరాబాద్ చిన్న అనంతగిరి శివాలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కుల వర్ణ ప్రాంత వివక్ష లేకుండా ప్రజలంతా ఇంటిదగ్గర సరళమైన రీతిలో యజ్ఞం చేసుకునే విధానాన్ని తెలియజేస్తూ రూపొందించిన ఇంద్ర యజ్ఞం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అరుణాచలం పుణ్యక్షేత్రంలో భగవాన్ రమణ మహర్షి, కావ్య కంఠ గణపతి ముని ఆశీస్సులతో.. వేదములలో వివరించిన మంత్రముల ఆధారంగా ఈ పుస్తకం రూపొందించారు. ఈ పుస్తకంలో సరళంగా యజ్ఞం చేసుకునే విధానాలను, మంత్ర భావములతో సహా శ్రీ గణపతి ముని, ప్రసాదించిన ఇంద్ర యజ్ఞంను వివరించినట్లు గ్రంథకర్త సూర్య ఫణిమాధవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు, చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ విద్యాసాగర్ రెడ్డిలు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రాష్ట్రీయ సేవికా సమితి నుంచి గౌడ రమాదేవి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నుంచి రమా విశ్వనాథన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ గాయత్రీ తపోవనం ఆశ్రమ శిష్యులు అందరూ కలిసి మూలకర్తలుగా నిలిచి నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరితో కుల ప్రాంత వర్ణ, లింగ విచక్షణ లేకుండా సామూహికంగా ఇంద్ర యజ్ఞం చేయించారు. ఇదే మాదిరిగా సరళమైన రీతిలో ప్రతి ఇంట్లోనూ ఇంద్ర యజ్ఞం జరగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# కబ్జా కోరల నుంచి పీరంచెరువును కాపాడేవారు ఎవరు..?

- పీరంచెరువును పూడ్చేస్తున్నారు...?
- చెరువును ఆక్రమించి నిర్మాణాలు
- చెరువులో నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారంటూ ప్రజల మండిపాటు
- పూర్తి సహకారం అందిస్తున్న అధికారులు
- అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో విఫలమవుతున్న అధికార యంత్రాంగం
- ఫీల్డ్ విజిట్ చేయకుండా నిర్మాణాలకు అనుమతులు ఎలా..?
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 17/ అక్షరం న్యూస్ : నగర శివారులో చెరువుల కాపాడే నాథుడు కరువయ్యాడు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో చెరువుల ఆక్రమణ ఆందోళన కలిగిస్తుంది. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఏళ్ల చరిత్ర కలిగిన పీరంచెరువు అన్యాక్రాంతమవుతుంది. ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సిన కార్పోరేషన్ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు కళ్లు మూసుకొని నిద్రిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తన్నారు. దీంతో కార్పోరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు. కార్పోరేషన్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి చెరువులను కబ్జా చేస్తున్నారు. అతి పురాతన పీరంచెరువు బీజాపూర్ హైవేకు ఆనుకొని 34.20 ఎకరాల్లో పీరంచెరువు విస్తరించి ఉండేది. అప్పట్లో ఆ నీటిని తాగేందుకు ఉపయోగించేవారని స్థానికులు తెలుపుతున్నారు. చుట్టుపక్కల ఉన్న కొంత మంది నిర్మాణదారులు డ్రైనేజీని ఈ చెరువులోకి కలుపడంతో మురికి నీరుగా మారిపోయాయి. పీరంచెరువుకు అరుదైన పక్షులు చెరువు వద్దకు వస్తాయి. విభిన్న పక్షులు కనువిందు చేస్తుంటాయి. అలాంటి చెరువు అన్యాక్రాంతం కావడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. కార్పోరేషన్ పరిధిలో సామాన్యుడు సొంతంగా చేపట్టే నిర్మాణంలో ఒక్క అంగుళం స్థలం ఆక్రమిస్తే వెంటనే రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టే అధికారులు చెరువు బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. కానీ అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించే నిర్మాణాలకు ఎలాంటి నిబంధనలు వర్తించవు. ఇది కార్పోరేషన్‌లో కొనసాగుతున్న తంతు. అధికారులు సైతం వారికి నచ్చిన విధంగా అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల వచ్చే ఆదాయంలో వారికి ఎంతో కొంత గిట్టుబాటు అవుతుందని చూస్తున్నట్లు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం..?

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్లో అక్రమ నిర్మాణాలు చేపట్టేది ఒక సామాన్యుడు అయితే వాలిపోయి నిర్మాణాలను కూల్చివేస్తారు. కానీ కార్పోరేషన్లో అధికారులు సహకరిస్తుండటంతో స్థానికంగా ఏ ఒక్క అధికారి నోరు మెదపడం లేదు. ప్రజా ప్రతినిధులు సైతం చెరువులలో జరిగే నిర్మాణాలపై నోరు మూసుకొని ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అసలే కార్పోరేషన్ అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఈ క్రమంలో ఇలాంటి అక్రమ నిర్మాణాలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించడం చూస్తుంటే స్థానికంగా ఇంకెన్ని నిర్మాణాలకు అనుమతులు లేవో అర్థం కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



### ఫీల్డ్ విజిట్ చేయకుండానే అనుమతులు ఎలా..?

ఎంతో చరిత్ర ఉన్న పీరంచెరువును కాపాడటంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఎప్పటికప్పుడు ఫీల్డ్ విజిట్ చేసి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు అలా చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బఫర్ జోన్ లో చేపట్టే నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇక ఇరిగేషన్ అధికారులు సైతం ఎన్ వోసీలను ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. అధికారుల తీరును మార్చుకొని చెరువును కాపాడాలని, ఎప్పటికప్పుడు ఫీల్డ్ విజిట్ చేశాకే అనుమతులు మంజూరు చేయాలని సూచిస్తున్నారు.

## కుర్లా గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మద్నూర్ / అక్టోబర్ 17 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డో%శీ%గ్లీ మండలం కుర్లా గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని సొసైటీ సెక్రెటరీ గంగాధర్ తెలిపారు. వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం స్థానిక తహసీల్దార్ రేణుక చౌహన్ , స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగేష్ పటేల్, శశాంక్ పటేల్, పరమేష్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయా రైతన్నలకు అండదండాలుగా ఉండటం జరుగుతుందని తెలిపారు. రైతన్నలు పండించిన వరి ధాన్యం బయట వ్యాపారస్థులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా రైతులు మోసపోకుండా, రైతులకు లాభర్జనలు కలుగే విధంగా నేరుగా ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మేలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన సన్నరక వరి ధాన్యం కు బోనస్ గా 500 రూపాయలు అందించడానికి ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. బయట దళారులకు వరి ధాన్యం అమ్ముకోకుండా ప్రభుత్వం ద్వారా ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని లాభర్జనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయా రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ ఎస్ తరపున చొరవ

**- కుంభగాళ్ల ధనరాజ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 17/ అక్షరం న్యూస్ :

మణికొండలో బీఆర్ఎస్ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కుంభగాళ్ల ధనరాజ్ అన్నారు. పార్టీ కార్యకర్తలు గత కొద్ది రోజులుగా ఇంటింటికి బస్తీ బస్తీకి వెళ్లి ప్రజల సమస్యలను ప్రజాభిప్రాయ సేకరణలో తెలుసుకున్నారు. అందులో భాగంగా డాలర్ హిల్స్ కాలనీ, ఖిజ్రా కాలనీ వద్ద నిర్మించిన నీటిని పంపు చేసే బూస్టర్ వినియోగంలో ట్రాన్స్ ఫార్మర్ లేదని కొద్దికాలం, సాంకేతిక కారణాల వల్ల మరి కొద్ది కాలంగా నిరుపయోగంగా ఉన్న వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు 18 వ డివిజన్ జనరల్ మేనేజర్ ను, డిప్యూటీ జనరల్ మేనేజర్ ను, మేనేజర్ లను కలసి అభినందించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రానాథ్ రెడ్డి, యాళల కిరణ్, కందాడ ప్రవీణ్, ఎర్రోళ్ల రమేష్, ఎం.కృపాకర్, సయ్యద్ ఆరీఫ్, సయ్యద్ అష్ఫక్ అలీ, సయ్యద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు రాజయ్యకు లేదు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబరు 17: స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు లేదని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాపోలు రామ్మూర్తి అన్నారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరు, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విమర్శిం చే స్థాయి తాటికొండ రాజయ్యకు ఏమాత్రం లేదని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన రాజయ్యతెలంగాణ ఉద్యమం అడ్డుపెట్టుకుని టీఆర్ఎస్ లో చేరిన విషయం మరచిపోయి ఇప్పుడు నీతులు చెప్పడం ఆయన దివాళకోరుతనానికి నిదర్శనంగా నిలుస్తుందని రాజయ్యపై విరుచుకపడ్డారు. మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీలో చేరడానికి విశ్వ ప్రయత్నం చేసిన రాజయ్య కాంగ్రెస్ నాయకత్వం విముఖత చూపడంతో దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ లో కొనసాగుతూ కడియం శ్రీహరిపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదని రాజయ్యకు హితవు పలికారు. ఇప్పటికైనా కడియ శ్రీహరిపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోకుంటే నియోజకవర్గ ప్రజల చేతిలో తగిన గుణ పాఠం తప్పదని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మ విజయమేరి, ఓరుగంటి మనోహర్, రాపోలు పృద్వి, జోజి రెడ్డిలు పాల్గొన్నారు



## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కమిటీ నియామకం

**అధ్యక్షులుగా బైర శంకర్ , ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అబ్దుల్ మోహిద్ ఎన్నిక**



హైదరాబాద్/అక్టోబర్ 17 (అక్షరం న్యూస్ )

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక జరిగింది. హైదరాబాద్ లోని అబిడ్స్- గన్ ఫౌండరీ లోని మీడియా ప్లస్ ఆడిటోరియమ్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో నూతన రాష్ట్ర కమిటీ ని ఎన్నుకున్నారు.

రాష్ట్ర అధ్యక్షులు గా బైర శంకర్ ని ,ప్రదాన కార్యదర్శి గా మహమ్మద్ అబ్దుల్ మోహిద్ ను ఎన్నుకున్నారు .ఉపాధ్యక్షులుగా ఎర్రవల్ల బాలరాజ్ , కామిశెట్టి శ్రీనివాస్ రావ్ , మెరగు పవన్ కుమార్ , కొత్తపల్లి సత్యనారాయణ లు ఎన్నికయ్యారు రాష్ట్ర కోశాదికారిగా కె. శ్రీనివాస మూర్తి, రాష్ట్ర జాయింట్ కోశాదికారి గా బీ. కోలేశ్వరమ్మ ,స్టేట్ జాయింట్ సెక్రెటరీ లుగా ఎండీ. అన్వర్, రాము పిన్ని , సీఎచ్ శ్రీనివాస్ , షేక్ రఫీ లు ఎనికయ్యారు . అలాగే స్టేట్ లీగల్ అడ్వైజర్ గా రాయల ఉదయ్ కుమార్ లు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లు గా బీ. రామారావ్ , ఊరడి సతీష్, చల్లా కృష్ణ , కొడుమూరి ప్రవీణ్ , గందే నాగరాజు ,నగునూరి శ్రీనివాస్ లు నియామకం అయ్యారు . అలాగే రాష్ట్ర కార్యదర్శి గా బూరుగు ముకేష్ ని , స్టేట్ వుమెన్ వీ.ఎల్ .ఈ కొ ఆర్డినేటర్ లుగా టీ. ఉమారాని , అక్కమూరి విజయలక్ష్మి , కాశం కీర్తన. స్టేట్ స్పోక్ పర్సన్ లుగా పీ. కమరొద్దీన్ , కామోజీ వేణు గోపాల్ లు , రాష్ట్ర స్పోక్ పర్సన్ గా జాజమ్ శ్రీనివాస్ లుగా , స్టేట్ ఏక్సిక్యూటివ్ మెబర్స్ గా ఆరే భాస్కర్ , బీ. రంజిత్ నాయక్ , కె . దేవయ్య , ఏమే . ముజాయిడ్, మహమ్మద్ అజర్ , చింత లక్ష్మణ్, గజ్జి రాజు , అంజాల బిక్షపతి , సురేష్ ,సిఎచ్ శ్రీకాంత్, అనుమాండ్ల కిషోర్ , యాంశాని సంతోష్ బీ . రాజేష్ ,కంపల్లి సాయతీష్ ,సి. ఎచ్ రాజు , ఉప్పాల లక్ష్మీకాంత్ , జీడి శ్రీనివాస్, కె. ఎల్ నారాయణ రావ్ , వీ. క్రాంతి కుమార్ రెడ్డి , ఏం . విజయ్ కుమార్ , గోనె విశ్వనాథం , బందారి రాజ్ కుమార్ , గుజ్జి నాగరాజు , జీ .ప్రవీణ్ కుమార్ , ఎండీ . ఫయాజ్ , కేహన్నబోయినన రాజు మహమ్మద్ ఖాజా పాషా , గుణహత శివ ప్రసాద్ , కె. సంతోష్ కుమార్ , మహమ్మద్ జానీ , మీర్జా హీధయత్ బేగ్ లను నియమించారు . ఈ సందర్భముగా రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికయిన బైర శంకర్ మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని , మీసేవ లో కొత్త సర్వీసులు వచ్చేంధుకు ప్రభత్వము నుండి అనుమతులు తీసుకుంటాను అని , మీసేవ నిర్వాహకులకు కమీషన్ పెంచేందుకు కృషి చేస్తాను అని అన్నారు . ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం లోని అన్నీ జిల్లాల నుంచి మీసేవ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు .

## తెలంగాణా మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా చల్ల కృష్ణ నియామకం




హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో నియామకం

కరీంనగర్ /అక్టోబర్ 17 (అక్షరం న్యూస్ )

తెలంగాణా రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా కరీంనగర్ జిల్లా కి చెందిన చల్ల కృష్ణ నియామకం అయినారు. హైదరాబాద్ లోని అబిడ్స్ -గన్ ఫౌండ్రీ లోని మీడియా ప్లస్ ఆడిటోరియమ్ లో జరిగిన మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షులు గా భైర శంకర్ ని, ప్రధాన కార్యదర్శి గా మోహిద్ ని ఎన్నుకున్నారు. అలాగే మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కరీంనగర్చ జిల్లా కి చెందిన చల్ల కృష్ణ ని నియమించారు. చల్ల కృష్ణ జిల్లా లోని చొప్పదండి పట్టణం లో గత పది సంవత్సరాలనుండి మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. చల్ల కృష్ణ నియామకం పట్ల జిల్లా లోని పలువురు మీసేవ కేంద్రాల నిర్వాహకులు, ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు వరం

**- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 17/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాలను చేరువ చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడకు చెందిన ఎస్.సాయికుమార్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.40 వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి అత్య వసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి సీఎం సహాయనిధి ద్వారా మేలు చేకూరుతుందన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ గౌడ్, బాస శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, శ్రీను, అనిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...




జిల్లా షీ టీం ఇంచార్జి విజయలక్మి.

నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (అక్షరం న్యూస్ )

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన షీ టీం అవగాహన

సదస్సులో విజయ లక్ష్మీ టీ సేఫ్ అప్ గురుంచి అవగాహన కల్పించారు, ప్రయాణం లో ఉన్న అమ్మాయిలు ,మహిళలు ఈ అప్ ని డౌన్లోడ్ చేసుకొని ప్రయాణం లో ఉన్నపుడు తప్పక ఉపయోగించాలి అని వివరించారు అలాగే ఈ సమాజం లో మహిళలు బాలికలు తెలిసిన వారితోనే ఏక్కువగా వేధింపులకు గురి అవుతున్నారని ,జాగ్రత్తగా ఉండాలే తప్ప అధైర్య పడొద్దని వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండ షీటీం ని సంప్రదించి పిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్య%శీ%గ ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తాము అని అన్నారు . విద్యార్థులపై అసాంగిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్ సంస్థ చూస్తూ ఊరుకోదని అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు , ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు, అలాగే భరోసా కో ఆర్డినేటర్ శ్రీలత విద్యార్థుల కు పొక్ సో చట్టం గురించి వివరించారు, కార్యక్రమంలో షి టీం బృందం వెంకటయ్య భరోసా టీం మరియు %వాఎఖ% సభ్యులు తిరుపాలుపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపద్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.శాల ఆవరణలో ఏర్పాటు చేసిన షీ టీం అవగాహనసదస్సులో విజయ లక్ష్మీ టీ సేఫ్ అప్ గురుంచి అవగాహన కల్పించారు, ప్రయాణం లో ఉన్న అమ్మాయిలు ,మహిళలు ఈ అప్ ని డౌన్లోడ్ చేసుకొని ప్రయాణం లో ఉన్నపుడు తప్పక ఉపయోగించాలి అని వివరించారు అలాగే ఈ సమాజం లో మహిళలు బాలికలు తెలిసిన వారితోనే ఏక్కువగా వేధింపులకు గురి అవుతున్నారని ,జాగ్రత్తగా ఉండాలే తప్ప అధైర్య పడొద్దని వేధింపులకు పాల్పడిన వారి వివరాలను తప్పకుండ షీటీం ని సంప్రదించి పిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్య%శీ%గ ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తాము అని అన్నారు . విద్యార్థులపై అసాంగిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీస్ సంస్థ చూస్తూ ఊరుకోదని అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు , ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుంది అని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు, అలాగే భరోసా కో ఆర్డినేటర్ శ్రీలత విద్యార్థుల కు పొక్ సో చట్టం గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో షి టీం బృందం వెంకటయ్య భరోసా టీం మరియు వివస్ కే సభ్యులు తిరుపాలుపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఉపద్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు తమ శాఖలకు సంబంధించిన మౌలిక వసతుల ప్రణాళికలు సిద్ధం చేయండి,



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ అక్టోబర్ 17 (అక్షరం న్యూస్ ):

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నాగర్ కర్నూల్ జిల్లాలోని విద్యా, వైద్యా, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు మౌలిక సదుపాయాల కల్పనకు వివరాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో మౌలిక వసతుల పై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలలో ప్రాథమిక స్థాయిలో కావాల్సిన మౌలిక వసతులను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.జిల్లాలోని, విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, ఆరోగ్యశాఖ, తమకు కావలసిన ప్రాథమిక సదుపాయాలను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అధికారులు తనకు అందించాలని తెలిపారు.సంక్షేమ శాఖలు తమ నిర్వహణలో ఉన్న హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో గల మౌలిక సదుపాయాలైన త్రాగునీరు టాయిలెట్లు, క్రీడా వసతులు, ప్రహరీ గోడలు, విద్యార్థులకు కావాల్సిన కనీస సదుపాయాలను గుర్తించాలని సూచించారు. విద్యాశాఖలో గల కనీస అవసరాలు అయినా ఆర్ఓ ప్లాంట్, తరగతి గదులు, మరుగుదొడ్లు , వంట గదులు లాంటివి గుర్తించి సరైన ప్రణాళికలతో వాటికి అగు ఖర్చును తదితర అంశాలను పొందుపరచాలని సూచించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పిహెచ్సి లలో కావలసిన కనీస సదుపాయాలను గుర్తించి, వాటికి కావలసిన నిధులను రూపొందించి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ వారి శాఖలకు సంబంధించిన ప్రాథమిక కనీస అవసరాలను గుర్తించాలని సూచించారు. మౌలిక వసతులకు సంబంధించి రేపటిలోగా తమ శాఖల యొక్క పూర్తి సమగ్ర నివేదికను అందించాలని సూచించారు.

వివిధ శాఖలకు చెందిన మంత్రుల ద్వారా ఆ శాఖలకు సంబంధించిన మౌలిక వసతులను పూర్తి చేయడానికి కావలసిన నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందని అధికారులకు తెలియజేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) నిధుల ద్వారా ఆయా శాఖల కనీస అవసరాలు మౌలిక సదుపాయాలను కల్పించడానికి వీలవుతుందని, సి ఎస్ ఆర్ నియమ నిబంధనల ప్రకారం ఆయా శాఖలకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనకై నిధులు సమకూర్చుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై చట్టరీత్యా చర్యలు

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 17(అక్షరం న్యూస్ )

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఈ విషయంలో భ్రూణహత్యలు నివారించి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సందర్భంగా కలెక్టర్ గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ లింగనిర్ధారణ ప్రక్రియ నిషేద చట్టం %-%1994పై అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రుల్లో గర్భిణులకు పుట్టబోయేది ఆడబిడ్డా, మగబిడ్డా అని తెలుసుకోవడానికి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే అది చట్టరీత్యా నేరమని గుర్తించాలన్నారు. ఈ విషయంలో ఆసుపత్రి యాజమాన్యాలు పరీక్షలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. జిల్లా వైద్య అధికారులు క్షేత్రస్థాయిలో డయాగ్నోస్టిక్ సెంటర్లను సందర్శించి నిర్దేశించిన రేట్ల ప్రకారం సేవలను అందిస్తున్నారా లేదా తెలుసుకోవాలన్నారు .ఆస్పత్రులు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, వైద్య సేవలకు వచ్చే వారికి నాణ్యమైన వైద్యం అందించాలని. సెక్స్ రేషియో ఎక్కడ తక్కువ ఉందో ఆ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అందుకు గల కారణాలను కనుకోవాలని పిసి %డ% పిఎన్డిటి(%ూజధూచీఱ%) ఆక్ట్ ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. జిల్లాలోని వైద్యులందరికీ గర్భస్థ లింగ నిర్ధారణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు . వైద్య ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లు ప్రైవేటు ఆసుపత్రిలో ఎడల నిరంతరం వైద్య అధికారులు పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు . లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, పరీక్షలు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆలరించిన కళా ఉత్సవ జిల్లా స్థాయి పోటీ



పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 17 అక్షరం న్యూస్

విద్యార్థులు చదువుతోపాటు కలలపై ఆసక్తి పెంపొందించుకోవాలి జిల్లా అదనపు పాలనాధికారి రెవెన్యూ శ్రీ శ్యాం ప్రసాద్ లాల్ పెద్దపెల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో, ఎంఆర్పి ప్రాంగణంలో కళా ఉత్సవ పోటీలను అదనపు పాలనాధికారి శ్రీ శ్యాం ప్రసాద్ ప్రారంభించారు. పోటీలో భాగంగా సాంప్రదాయ నృత్యం జానపద నృత్యం చిత్రలేఖనం వాయిద్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ కళలు సృజనాత్మకతను పెంచుతాయని మనలో దాగి ఉన్న కళలను బహిర్గతం చేయడానికి ఇలాంటి వేదికలు ఉపయోగపడతాయని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి మాట్లాడుతూ కళా ఉత్సవ పేరిట సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడి ఢిల్లీలో జాతీయ స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఏ ఎం ఓ డాక్టర్ పిఎం షేక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో.. వాల్మీకి జయంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 17 అక్షరం న్యూస్: భారతీయ సాహిత్యానికి ఆధ్యుడు రామాయణ రచయిత ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలను మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సాహిత్యానికి రచయిత ఆదికవి అని ఆయన రాసిన రచయితలను ఇప్పటికి ప్రజల్లో స్థిర స్థాయిలో నిలిచిపోతూ ఇప్పుడున్న రచయిత కవులకు ఆదర్శంగా ఉన్నారని అలాంటి కవి జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ ఎండి వకీల్ తదితరులు పాల్గొన్నారు

# అరుణోదయ నాగన్నను వరించిన పురస్కారం..





**సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానించిన... సుద్దాల ఫౌండేషన్**

**ఈనెల 19న హైదరాబాదులో ప్రధానం..**

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

గత ఐదు దశాబ్దాలుగా ప్రజల పాటలే తన ఉచ్ఛ్వాస నిస్వాసాలుగా రాజీ పడని పాటకు వెయ్యేళ్ళని నమ్మిన ప్రజా గాయకుడు. పేదరికం చుట్టుముట్టినా చెక్కు చెదరని సాంస్కృతిక విప్లవోద్యమ రథసారథి. ప్రజా వాల్మీకిలా ప్రజ్వలిస్తున్న గాయక నాయకుడు, ప్రజా గాయకుడు. సాంస్కృతిక విప్లవోద్యమంలో అరుణోదయమే తన ఇంటి పేరుగా ప్రజల నాలుకలపై తేలియాడుతున్న అరుణోదయ నాగన్నను 2024 సంవత్సరానికి సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారం వరించింది. నాగన్న స్వగ్రామం తిరుమలాయపాలెం మండలం రాజారం. కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన నాగన్న అమరుడు శ్రీపాద శ్రీహరి తన స్వగ్రామం కావటం ఆయన స్ఫూర్తితో విప్లవోద్యమంలో చురుకైన కార్యకర్తగా ప్రజా గాయకుడిగా తన ప్రస్తానాన్ని ప్రారంభించారు. 1976 నుండి సిపిఐ ఎంఎల్ పార్టీలో చేరి తన జీవితాన్ని ప్రజల కోసమే అంకితం చేశారు. తన జీవిత భాగస్వామి లక్ష్మి (లక్ష్మక్క) తో అరుణోదయ సాంస్కృతిక విప్లవోద్యమంలో భాగస్వాములు అయ్యారు. నాటి నుండి నేటి వరకు వారిరువురూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తమ జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారు. నాగన్న పాట ఒక తూటాలాగా పేలుతుంది. విప్లవోద్యమంలో ఆయన ఆటపాట యువతరాన్ని ఉర్రూతలూగించింది. కటిక పేదరికం అనుభవిస్తూ ప్రజలతో మమేకమై పోలీసుల లాఠీల తూటాలకు నెరవకుండా కతం తొక్కి పదం పాడుతూ పోరాటంలో ముందుండి ప్రజలకు ఆదర్శంగా నిలిచాడు.

**ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అరుణోదయ నాగన్న**

**సాంస్కృతిక విప్లవోద్యమానికి నాగన్న జీవితం ఉత్ప్రేరకం**

ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ అయినటువంటి అరుణోదయ నాగన్న గత కొన్ని దశాబ్దాల కాలంగా సాంస్కృతిక విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాట యోధుడు విప్లవోద్యమంలో ఆయన పోరాటపటిమ, శక్తి వెలకట్టలేనిది ఆయన పాటకు ఎంతో శక్తి ఉన్నది నాగన్నతో పాటు ఆయన సతీమణి లక్ష్మక్క ఇరువురు విప్లవ పార్టీలో ప్రజల పక్షాన జరిగేటువంటి పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని తమ జీవితాలను ప్రజలకే అంకితం చేశారు. వారితో పాటు వారి ఏకైక కుమారుడు అజయ్ కూడా సంస్కృతిక విప్లవద్యమంలో పనిచేశారు. అరుణోదయ నాగన్న అంటే రెండు తెలుగు రాష్ట్రాలలో తెలియని వారు లేరు. ప్రతి పల్లెలోనూ ట్రాక్టర్ల పై వినిపించే ఆడియో పాటలు ఆయన స్వరం నుండే మార్మోగుతుంటాయి. ప్రస్తుతం నాగన్న కుటుంబం అతి పేదరికం అనుభవిస్తుంది. అంతటి పేదరికంలో కూడా సాంస్కృతిక విప్లవోద్యమాన్ని వదిలిపెట్టకుండా తమ గళాన్ని జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. ఆయన పాట ఆట విప్లవద్యమానికి ఉత్ప్రేరకమైనది. ప్రస్తుతం నాగన్న ఆరోగ్యం ఇంటికే పరిమితమైంది. నాగన్న జీవితాన్ని అధ్యయనం చేసిన సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సినీ గేయ రచయిత డా.సుద్దాల అశోక్ తేజ నాగన్న ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. తమ తల్లిదండ్రుల పేరు మీద ప్రతి ఏటా ప్రముఖులకు ఇచ్చేటువంటి ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఈ అవార్డు సుద్దాల హనుమంతు జానకమ్మల జాతీయ పురస్కారానికి నాగన్నను ఎంపిక చేశారు. ఇప్పటివరకు గద్దర్, గోరేటి వెంకన్న, నారాయణమూర్తి, జయరాజు, అందెశ్రీ, విమలక్క లాంటి 12 మంది ప్రముఖులు ఎంపిక అయ్యారు. ఈనాటి ఈ ఎంపిక రెండు తెలుగు రాష్ట్రాలకి ఎంతో గర్వకారణం.

**నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానం పలికిన సుద్దాల ఫౌండేషన్**

సుద్దాల హనుమంతు జానకమ్మ జాతీయ పురస్కారానికి నాగన్న ఎంపిక అనంతరం సుద్దాల ఫౌండేషన్ కమిటీ స్వయంగా ఖమ్మంలోని నాగన్న ఇంటికి వచ్చి ఆహ్వానం పలికారు. తనను ఈ పురస్కారానికి ఎంపిక చేసామని హైదరాబాదులో ఈ నెల 19న బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య కళానిలయంలో పురస్కారాన్ని అందజేయనున్నామని తెలిపారు. ఈ మేరకు సుద్దాల అశోక్ తేజ, కమిటీ సభ్యులు నాగన్నను సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నాగన్న దంపతులు డాక్టర్ అశోక్ తేజకు శాలువా కప్పి సత్కరించారు. హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో ఈ అవార్డును అందజేయనున్నారు. ఈనెల 19న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర పూర్వ ప్రభుత్వ సలహాదారులు సుద్దాల సుధాకర్ తేజ అధ్యక్షతన జరిగే సభలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారంను నాగన్నకు అందజేయనున్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ ఎన్పీడీసీఎల్ సిఎండి ఆఫీసు నందు మహా ధర్నా...



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

విద్యుత్ జేఏసీ ఆర్టిజన్ ఆధ్వర్యంలో ఎన్ పీడీసీఎల్ ఆఫీస్ వరంగల్ నందు ఆర్టిజన్లను కన్వర్షన్ గా చేయాలని , సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున హాజరైన అర్టిజన్ కార్మికులు విద్యుత్ శాఖ లో రెండు విధాల సర్వీస్ రూల్స్ ఉన్నాయని అందరికీ సమానమైన హెూదా ఇవ్వకుండా ఉన్నటువంటిదానికి నిరసనగా తమ హక్కులు కాపాడబడాలని , డిమాండ్ చేశారు . పబ్లిక్ గార్డెనుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది . అనంతరము సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీఎం కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈశ్వరరావు , వజీర్ , నాగరాజు , చంద్రారెడ్డి , ఎం ప్రసాద్ , ముడిక శ్రీనివాస్ , బి వి ఎస్ మూర్తి , ఖమ్మం జిల్లా నాయకుడు గంటా శ్రీనివాస్ , అన్వర్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

## చదివిన పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పావులే నియామకం



మద్నూర్ / అక్టోబర్ 17 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలం ఖరాగ్ గ్రామానికి చెందిన యువకుడు పావులే చిన్నప్పుడు చదివిన పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా నియామకం కావడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. 2024 డియస్సిలో మరాఠి మీడియం ఉపాధ్యాయుడిగా నియామకం కావడం స్వంత గ్రామంలో పోస్టింగ్ దొరకడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. పావులే ఉపాధ్యాయుడిగా పాఠశాలలో పదవి బాధ్యతలు చేపట్టడం తో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధవ్ పటేల్ , గ్రామస్థులతో కలిసి ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన పావులే కు శాలువా, పుష్పగుచ్ఛం, తీపి పదార్థాలు (మిఠాయిలు ) తినపించి అభినందనాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదరావ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దుకు చిట్టచివరిగా ఉన్నటువంటి ఖరాగ్ గ్రామానికి బస్సు సౌకర్యం, విద్య, ఆరోగ్య సౌకర్యాలు లేని యెడల కూడా గ్రామ విద్యార్థులు ఇష్టం తో చదివి ఉన్నత స్థానాలలో స్థిరపడటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులో ఉండటం గ్రామ ప్రజలు అందరు మరాఠి భాషలో నైపుణ్యం ఉండటం చేత ఇక్కడ ప్రభుత్వ పాఠశాల కూడా మరాఠి మీడియం గా కొనసాగటం జరుగుతుందని తెలిపారు. ఖరాగ్ గ్రామానికి చెందిన సిద్ధిరం కూమారుడు పావులే 2024 డియస్సిలో మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయుడిగా నియామకం కావడం జరిగిందని తెలిపారు. గ్రామస్థులు, విద్య అబ్యాసం నేర్చుకుంటున్న విద్యార్థులు పావులే కు ఆదర్శం తీస్కొని మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, గ్రామం యొక్క పేరు ప్రక్యత సాధించాలని కోరారు. ఉపాధ్యాయుడిగా నియామకం అయిన పావులే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డియస్సి నియామకాలు లేక, విద్యా వాలంటర్ల పోస్టులు నియమించకుండా టీచర్ ట్రైనింగులు చేసిన యువతీ, యువకులకు ఉపాధి కల్పించకుండా అష్టకష్టాలు అనుభవించిన విషయాలను తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన టెట్ పరీక్షలు, డియస్సి నిర్వహించి కేవలం 65 రోజులలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమితులైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించిన విషయం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా నియామకం కావడం తో విద్యార్థులకు బేసిక్ విద్యా, పాఠ్య పుస్తక జ్ఞానం, పోటీతత్వ లక్షణాలు, క్రమ శిక్షణతో కూడిన పాఠ్య పుస్తక జ్ఞానం అందించి తన రుణాన్ని తీర్చుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాదారవ్ పటేల్, నందు పటేల్, తనాజీ పటేల్, సంతోష్ తదితరులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి.....


స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా

కలెక్టరేట్ లో వారి చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళులు అర్పించిన ... అదనపు కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)



ప్రతి సందర్భంలో భవిష్యత్తు తరాలకు మహనీయుల జీవిత చరిత్రను తెలియజేసి వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆదికవి, రామాయణ గ్రంథ రచయిత మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,

మహర్షి వాల్మీకి రామాయణ గ్రంథాన్ని రచించి అనేక విలువలను సమాజానికి అందించారని, రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని, మహాకవి వాల్మీకి జయంతిని అధికారికంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది, బి.సి. సంఘం నాయకులు జక్కుల వెంకట రమణ, షకీన, వాల్మీకి సంఘం నాయకులు కె. ఉపేందర్ రావు, డి. శ్రీనివాస్ రావు, ఎం. నరసింహా రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు జి. వెంకట రామయ్య, కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లా రావు, ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



**సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు బోనస్ గా 500 రూపాయలు**

**కులవృత్తులకు ప్రోత్సహం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

కొడకండ్ల,అక్టోబర్17(అక్షరం న్యూస్):

కొడకండ్ల మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన(2) ఐకెపి సెంటర్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.

ముందుగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు దీనికోసం 25 వేల కోట్ల నిధులను సమకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.రెండు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న రకం వడ్లను,దొడ్డు రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం ఇచ్చిన రైతులకు రెండు మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాటు చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డు దారులకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలులోనే18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు మరో 3,4 నెలలలో మరో 12 వేల కోట్ల రుణాలు మాఫీ చేయనునట్లు తెలిపారు.43 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగిందని,మిగతా రైతులకు రుణమాఫీ కాని వారు అధైర్య పడవద్దని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ జరుగుతుందని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా అవకతవకలు జరిగిన వెంటనే నా దృష్టికి తీసుకు రావాలని అన్నారు.కొడకండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి

బయన్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

లో మత్స్యకారులకు 3 లక్షల చేప పిల్లలు రిజర్వాయర్లలో పోయడం జరిగిందని,కుల వృత్తుల వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు.కొడకండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టేఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకుమొగుళ్ళ చెరువు దగ్గర 25 ఎకరాల ప్రభుత్వ భూమి స్థలం పరిశీలించి స్కూల్ ఏర్పాటుకు అధికారులను ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలోజిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,జిల్లా అధికారులు మండల అధికారులు,కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,కొడకండ్ల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య,ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి,బీసీ సెల్ అధ్యక్షులు వలబోజు రమేష్పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతే రాజు,కొడకండ్ల టౌన్ మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ..

**భారతీయ సంస్కృతి , సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ...**

**విగ్రహం ఖమ్మం లో ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయం..**

**ఎంపీ ఈటెల రాజేందర్..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

ఇటీవల భాగ్యనగరంలో ఒక ఆలయం పై జరిగిన దాడిని కొందరు ఆకతాయి చర్యగా భావిస్తూ సదరు సంఘటనను ఆషమాషి గా తీసిపడేస్తున్నారని, ఇది కేవలం ఆలయం పై మాత్రమే కాదు మన విశ్వాసాల మీద జరిగిన దాడి వంటిదని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు , మల్కాజిగిరి ఎంపీ. ఈటెల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని ఏడవ డివిజన్ పరిధిలో గల ఖానాపురం ప్రాంతంలో గురు వారం ఖానాపురం చత్రపతి శివాజీ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇది క్షమించరాని నేరమని , ఏ మతం కూడా మరో మతం మీద దాడి చేయడానికి ఒప్పుకోదని , పోలీసులు నిందితులపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. భారతీయ సంస్కృతి , సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ , ఆయన విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. చత్రపతి శివాజీ వంటి వీర పురుషుడి గురించి భావితరాలకు ఒక సందేశం , ఒక స్ఫూర్తిగా ఈ విగ్రహం నిలుస్తుంది అన్నారు. అనేక మతాలకు భారతదేశం నిలయమని , ఇక్కడ అత్యధిక శాతం హిందువులు ఉన్నారని , కొంతమంది పిడికెడు మంది వ్యక్తులు ఈ దేశంలో అశాంతి రగిలించడానికి , విషపు బీజాలు నాటడానికి ప్రయత్నాలు చేస్తున్నారని , వీటిపై కూడా పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. కొంతమంది నాయకులు , కొన్ని పార్టీలు ఆలయం పై దాడి లాంటి ఉన్మాద చర్యలకు వాసటగా నిలుస్తన్నారని, ప్రశాంత వాతావరణంకు మారుపేరుగా ఉన్న భాగ్యనగరంలో ఇలాంటి చర్యలు అశాంతి ప్రభలే ప్రమాదాన్ని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇలాంటి విషయాలపై సంపూర్ణ సమాచారముందని , తగిన సమయంలో తగిన విధంగా స్పందించడం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు , స్థానిక కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ , ఖానాపురం కు సంబంధించిన వివిధ పార్టీల నాయకులు , ఖానాపురంకు చెందిన వివిధ సంఘాల నాయకులు పార్టీలతీతంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఖిలాషాపూర్ పాఠశాలకు క్రీడా సామాగ్రి బహుకరణ



జనగామ /రఘునాథపల్లి,/(అక్షరంన్యూస్ )అక్టోబరు 17: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2003-04 విద్యా సం వత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు గురువారం సుమారు రూ.16 వేల విలువైన క్రీడా సామాగ్రిని బహుకరించారు. క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భారత రవిందర్ కు అందజేశారు. కార్యక్రమ%శీ%లో పూర్వ విద్యార్థులు పుప్పాల వేణుకుమార్. రాజశేఖర్, బండి శంకర్, జక్కుల శివ, యాకుబ్ పాష, బొడ్డు జంపన్న, గాదె సంజీవ, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న, సిఆర్పి శ్రీనివాస్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూర్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు తానావారి సైకిళ్ల పంపిణీ ...



ఖమ్మం/వైరా అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

ఏన్కూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సునీత కాట్రగడ్డ వారి జ్ఞాపకార్థం తానా ఫౌండేషన్ వారు రాజేశ్వరి మేడం సహకారంతో పాఠశాల ఉపాధ్యాయులు వర్జినియా కృషి మేరకు తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి చేతుల మీదుగా పాఠశాలకు ఇవ్వబడిన 15 సైకిళ్లను గురువారం మండలంలోని అధికారులు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, మండల అభివృద్ధి అధికారి డి రమేష్, ఎస్బిఐ మేనేజర్ బి జగన్ ,గవర్నమెంట్ డాక్టర్ రాములు, టి ఎస్ ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ,ఏ ఎస్ ఐ సూర్యచంద్రరావు ,జన్నారం ప్రధానోపాధ్యాయులు మన్మోహన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి యం.వి. మధుసూదన్ ..




ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

మధిర డివిజన్ లో ఉద్యాన పంటలను జిల్లా ఉద్యాన అధికారి యం.వి. మధుసూదన్ పరిశీలించారు. మధిర, ఎర్రుపాలెం, చింతకాని మండలాల్లోని ఆయిల్ ఫామ్, బొప్పాయి, డ్రాగన్ పంటల ను పరిశీలించి, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రతలను, ఎరువులు యాజమాన్యం తదితర విషయాలను రైతులకు వివరించారు. ఉద్యాన పంటల సాగు తో అధిక ఆదాయం పొందవోత్తునని, కొత్తరకం పంటైన డ్రాగన్ ఫ్రూట్ రైతు తోటను పరిశీలించి రైతుకు తగు సూచనలు తెలియజేశారు. ఈ పర్యటనలో మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు మరియు రైతులు పిల్లి బోసు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ..



ఖమ్మం/వైరా అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతుల మనవరాలు ఎతిక్ష పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమల్లో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని అన్నారు. అనంతరం క్లబ్ సభ్యులందరూ కలిసి వృద్ధులకు అన్నతర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు కట్ల సంతోష్ దీప వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్ నరసింహారావు విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## శీలం నాగిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి కోరిన తల్లాడ మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖా ల

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన గోపిశెట్టి వెంకటేశ్వర్ రావు రామవరం మాజీ సర్పంచ్ శీలం కోట రెడ్డి తండ్రి నాగిరెడ్డి ఇటీవల మృతి చెందారు. 21-10-2024 నాగిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి రావలసిందిగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్ రావు దుండేటి కేశవరెడ్డి, ఎర్రి నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దయాకర్ రెడ్డి...




ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

బోనకల్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం. చిట్టిబాబుకు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మికి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెంలో అయ్యప్ప స్వాముల ఇరుముడిలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై అయ్యప్ప స్వాములకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, వడ్డే రామారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, గోవిందు సురేష్, పిన్ని హరీష్, ఇండ్ల రంగా, సుంకర నాగేశ్వరావు, సూదా నరసింహ రావు, తోట వెంకటేశ్వర్లు, రాగం వేలాద్రి, రమణ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పెద్దలు అన్ని రాజకీయ పార్టీల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలి...

**అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి...**

**ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలుపుకొని కమిటీలు ఏర్పాటు చేయాలి...**

**మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 17 (అక్షరంన్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ఆరు హామీల్లో ప్రధానమైనది ఇందిరమ్మ ఇళ్లు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపులపై ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన గ్రామపంచాయతీల స్థాయిల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేస్తుంది ఈ కమిటీలలో గ్రామస్థాయి ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులను అఖిలపక్ష పార్టీలను మరియు గ్రామ పెద్దలను కలుపుకొని కమిటీలు ఏర్పాటు చేసి నిజమైన అర్హులైన లబ్ధిదారులను ఎంపికలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గురువారం స్థానిక సింగరేణి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ

గత కాంగ్రెస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలు దళారీలకు దండుకునేంత అన్నట్లుగా పారిదోషికంగా జరగకుండా అధికార పార్టీ జోక్యంతో అర్హత కలిగిన వారు పథకాలకు దూరమయ్యారని వారు గుర్తు చేశారు. అదే తప్పిదాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దని ప్రభుత్వానికి గుర్తు చేశారు. అఖిలపక్ష పార్టీలను మరియు గ్రామ పెద్దల ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారుల ఎంపిక కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ నాయకులు గుగులోత్ తేజా నాయక్ ఎన్ వి రాకేష్ ధరావత్ సక్రు పులకని సత్తిరెడ్డి వేములపల్లి వీరన్న కొయ్యల శ్రీనివాస్ బిక్కసాని భాస్కర్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై కి భారీ వర్ష సూచన

**ఇల్లను వదిలి హోటళ్లు చూసుకుంటున్న జనం**

చెన్నై,అక్టోబర్17(అక్షరంన్యూస్)

చెన్నై నగరవ్యాప్తంగా అత్యంత భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజల్లో భయం పెరిగింది. ప్రత్యేకించి ఐటీ నిపుణులు, ధనవంతుల్లో చాలామంది విలాసవంతమైన హోటళ్లలో గదులు బుక్ చేసుకుని కుటుంబాలతో కలిసి దిగిపోతున్నారు. గతేడాది డిసెంబరులో ఒక్కసారిగా భారీ వర్షాలు కురవడంతో ఇళ్లలోకి వరద నీరు చేరి, కార్లు కొట్టుకుపోయిన నేపథ్యంలో ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా వారు హోటళ్లలో దిగుతున్నారు. కార్ల పార్కింగ్‌కు ప్రత్యేక వసతి, తాగునీరు, విద్యుత్ సరఫరాతోపాటు వైఫై ఉండేలా చూడాలన్న షరతులతో గదుల్లో దిగినట్లు సమాచారం. గురువారం భారీ నుంచి అతిభారీ వర్షసూచన చేశారు. బుధవారం రెడ్ ఎలర్ట్ ఇచ్చినా, సాయంత్రం వరకు తేలికపాటి జల్లులే పడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షాలకు బెంగళూరు నగరంలో జనజీవనం స్తంభించింది. చిక్కబళ్లాపుర, కోలారు, రామనగర, మైసూరు, చామరాజనగర, ఉడుపి, మంగళూరు, ఉత్తర కర్ణాటక, చిత్రదుర్గ తదితర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఐటీ, బీటీ కేంద్రాలకు నిలయమైన బెంగళూరులోని మాన్యత టెక్‌పార్కు ఆవరణలో నూతన నిర్మాణాల కోసం తీసిన పునాదుల్లో మట్టి పెళ్లలు విరిగిపడ్డాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షం నీరు ప్రవేశించింది. బెంగళూరు ఇందిరానగర్ సమీప మెట్రో మార్గంపై ఓ చెట్టు కూలడంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలి !

హైదరాబాద్,అక్టోబర్17(అక్షరంన్యూస్)

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేరుస్తామని అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుకు తగ్గట్లుగా అడుగులు వేయాలి. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న ఆకాంక్షలు త్వరగా నెరవేర్చాలి. ఇదే సందర్భంలో ఇక ఉచిత పథకాలను దరిచేరకుండా పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు,రూపాయికి కిలోబియ్యం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు చెక్ పెట్టాలి. పంటలను పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధరలకు కొనడమే రైతులను ఆదుకోవడం అవుతుంది. వారికి సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పంటరుణాలను అందించడం,నీట వసతి కల్పించడం ప్రధాన ఎజెండా కావాలి. ఇవన్నీ కల్పించి పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల్లో ఆదుకునేలా ఉండాలి. చిన్ననీటి వనరులను అభివృద్ది చేయాలి. ఇలా చేస్తే వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇవి చేయకుండా నేలవిడిచి సాము చేయడం సరికాదు. అలాగే విద్యావైద్య రంగాలను కూడా గ్రామస్థాయి లో పటిష్టం చేయాలి. సాగు,తాగునీటి వనరులతో పాటు, పంటలు పండే భూములకు ఇక్కడ కొదువలేదు. పనిచేయడానికి జనం ఉన్నారు. వీటి ఎలా ఉపయోగించాలన్నది నేతల సమర్థత మీద ఆధారపడి ఉంది. పథకాలు, పందేరాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లడం అసాధ్యం అని గుర్తించాలి. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలా అభూతకల్పనలు,భ్రమలు కల్పించడం మానుకోవాలి.అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయి. పంచాయితీలను పటిష్టం చేసి వాటి ద్వారానే గ్రామాల పురోభివృద్ధికి పాటుపడాలి. రాజ్యాంగం ఇచ్చి అధికారాలను పంచాయితీలకు దఖలు పర్చాలి. తెలంగాణ ప్రజల బతుకులు మారాలన్న ఏకైక లక్ష్యంతో పోరాటం చేసి సాకారం చేసుకున్న ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పదేళ్లు పూర్తి అయ్యాయి. నిజానికి ఇలాంటి చిన్న రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నా ప్రజల ఆకాంక్షలు తీరలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పదేళ్ల కల్వంకుంట్ల కుటుంబం రాజభోగాలు అనుభవించింది. గడీల పాలన అందించింది. దీనిని నిందిస్తూ కాలయాపన చేయకుండా రేవంత్ సర్కార్ ముందుకు సాగాలి. అలాగే ఈ పదేళ్లలో తెలంగాణలో ఎవరి బతుకులు మారాయన్నది గమనిస్తే.. రాజకీయ పార్టీల్లో కొందరి బతుకులు మారాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతో ప్రజల బతుకులు అలాగే ఉన్నాయి. ఈ క్రమంలో పదేళ్ల పాలనపైనా, ప్రజల జీవన చిత్రంపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. రేవంత్ ప్రభుత్వం గత విధ్వంసాలను గుర్తించి ముందుకు సాగాలి. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చర్చించాలి. మూసపద్ధతిలో కాకుండా నిర్మాణాత్మక వైఖరితో ముందుకు సాగితే సింగపూర్, మలేషియా లాంటి చిన్నచిన్న దేశాలను అధిమించవచ్చు. నీళ్లు, నిధులు,నియామకాలు అన్న నినాదంలో ఏవీ సాకారం కాలేదు. గత ప్రభుత్వ తప్పిదాలను సమీక్షిం చుకుని ప్రజలు కోరుకుంటున్న విధంగా పాలన సాగించాలే కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలి. లేకుంటే..రాజకీయాల్లో ప్రజలు తమదైన రీతిలో బుద్ది చెబుతారని గుర్తించాలి. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటు లోనూ.. పథకాలను అమలు చేయడంలోనూ.. అంతకు మించిన స్వార్థ ప్రణాళికతో కెసిఆర్ తొమ్మిదిన్నరేళ్లు పాలించారు. అందుకే ఆయన రాజకీయ జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా అప్రతిహతంగా కొనసాగింది. కానీ ప్రజలనే వారు ఎల్లవేళలా దేగకళ్లు పెట్టుకుని చూస్తుంటారని గమనించలేదు. ఇవాళ తెలంగాణ అమరవీరుల కోసం కన్నీరు కారుస్తానంటే ప్రజలు నమ్మరు. తవ్వినకొద్దీ అవినీతి పుట్టలు బయటపడుతున్నాయి. ఒక్కో పథకం తవ్వేకొద్దీ అవినీతే తప్ప ప్రజలకు మేలు చేసిన ఆనవాళ్లు కానరావడం లేదు. కాళేశ్వరంతో పాటు అనేక

ప్రాజెక్టులను కట్టినట్లు చెప్పి అవినీతిని పారించారు. చెరువులను పునరుద్ధరించి గొలుసుకట్టు చెరువులకు ప్రాణం పోసామని డొల్ల మాటలు ప్రచారం చేశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీరు సరఫరా చేసామని బుకాయించారు. హరితహారంతో పచ్చదనాన్ని పెంచామని చెప్పి పచ్చి అబద్దాలు చెప్పారు. అన్ని పథకాల్లో అవినీతి దాగివుందన్న సత్యం బయటకు రావడంతో ప్రజలతో పాటు ప్రపంచం కూడా విస్తుపోయింది.ప్రజలకు ఆదర్శ నేతగా నిలవాల్సిన కెసిఆర్ కేవలం తన కుటుంబం, తన బంధువుల కోసం స్వార్థ రాజకీయాలు చేసారని చెప్పడంలో సందేహం లేదు. ఓ రకంగా చెప్పాలంటే పదేళ్ల కెసిఆర్ పాలన అంతా గోబెల్స్ ప్రచారంతో సాగింది. ఇప్పుడు అధికారం కోల్పోవడంతో అదే పనిలో బిఆర్ఎస్ నేతలు ఉన్నారు. నిత్యం ఏదో ఒక ఆరోపణతో తమ గత పాపాలను బయటకు రాకుండా చూస్తున్నారు.తెలంగాణలో కెసిఆర్‌ను మించిన విజినరీ నేత లేదని అప్పుడూ, ఇప్పుడూ భ్రమింప చేస్తున్నారు. కరిమింగిన వెలగ పండులా ఆయన విజినరీ అంతా లోపాలపుట్ట అని తేలింది. అనేక ఆశలు,ఆశయాలతో, అమరుల త్యాగాల తో పురుడుపోసుకున్న తెలంగాణను అభివృద్ధిపథంలో తీసుకెళ్లేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నా, స్వార్థమనే పథకంలో కొట్టుకు పోయాయి. ఈ క్రమంలో పదినెలల రేవంత్ ప్రభుత్వం ఆర్భాటాలకు, అనవసర ఖర్చుల కు, ఉచిత పథకాల జోలికి పోకుండా క్షేత్రస్థాయిలో సమస్యలపై దృష్టి సారించాలి. తెలంగాణ అభివృద్దిని మళ్లీ పట్టాలకు ఎక్కించాలి. తాము ఇచ్చిన గ్యారెంటీల పేరుతో కాలక్షేపం చేయకుండా గ్రామస్థాయిలో సమస్యలను ఆకళింపు చేసుకోవాలి. గ్రామాలను బలోపేతం చేసి అభివృద్ది చేయాలి. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవ నినాదాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చామన్న ఘనత సాధించాలి. ఉద్యోగాల కల్పన, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడం, వ్యవసాయాన్ని బలోపతేం చేయడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగించాలి.

# నేతన్నలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

### నాలుగు నెలలైనా అమలుకు నోచని హామీ

విజయవాడ,అక్టోబర్17(అక్షరంన్యూస్)

దసరా పండుగకు చేనేత సొసైటీల్లో వస్త్ర విక్రయాలకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని ఆశించిన నేతన్నలకు నిరాశే మిగిలింది. పండుగకు ఇచ్చే రిబేటుపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటనా చేయలేదు. దీంతో సాదాసీదాగానే వస్త్ర వ్యాపారం సాగింది. 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకున్న నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలవుతున్నా ఈ హామీ అమలుకు నోచుకోలేదు. మరోపక్క రిబేటు, యార్న్ సబ్సిడీ పాత బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకపోవడంతో నేతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, రాష్ట్ర విభజన తర్వాత 2014-19 మధ్యకాలంలోనూ చేనేత వస్త్ర ఉత్పత్తుల అమ్మకాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాయి. పండుగల రోజుల్లో సొసైటీల్లో వస్త్ర విక్రయాలపై 30 శాతం రిబేటు ప్రకటించాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత చేనేత వస్త్ర విక్రయాలకు ప్రభుత్వాలు ఇచ్చే ప్రోత్సాహాలను, సొసైటీలకు విడుదల చేయాల్సిన రాయితీ బకాయిలను నిలిపివేసింది. తాజాగా టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది జూలై 13న రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత కృష్ణాజిల్లా పెడన, గూడూరు మండలాల్లో పర్యటించి ప్రసిద్ధి చెందిన చేనేత సొసైటీలను పరిశీలించారు. నేతన్నలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ప్రకటించారు. దీంతో గత టిడిపి హయాంలోలాగా సొసైటీల్లో వస్త్ర విక్రయాలపై పండుగలకు ప్రభుత్వం 30 శాతం రిబేటు ప్రకటిస్తుందని, తద్వారా ఈ ఏడాది వస్త్ర వ్యాపారం పెరుగుతుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. కృష్ణాజిల్లాలోని 37 సొసైటీల్లో ప్రతి ఏటా సగటున రూ.11.99 కోట్ల విలువైన 7,02,633 మీటర్ల చేనేత వస్త్రాల ఉత్పత్తి జరుగుతోంది. వినాయక చవితి, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలకు గతంలో 30 శాతం రిబేటు ప్రకటించారు. ఆయా సందర్భాల్లో సొసైటీల్లో 35 శాతం వరకు చేనేత వస్త్ర విక్రయాలు పెరిగాయి. తాజాగా రిబేటుపై ప్రకటన చేయకపోవడంతో దసరా పండుగకు సాదాసీదాగానే వస్త్ర వ్యాపారం సాగింది. 2016-17 నుంచి 2018-19 వరకు మూడేళ్లలో పండుగలకు ప్రకటించిన 30 శాతం రిబేటు రూ. 6.11 కోట్లు, యార్న్ సబ్సిడీ మరో రూ. 6.96 కోట్లు మేర సొసైటీలకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయలేదు.

# మహిళ మీద కన్నేసి బాలిక హత్య

### సూరారం బాలిక మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

మేడ్చల్,అక్టోబర్17అక్షరంన్యూస్)

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో దసరా పండుగ రోజు జరిగిన దారుణ ఘటనపై పోలీసులు కూలీ లాగి ఛేందించారు. అదృశ్యమైన ఏడేళ్ల చిన్నారి చివరికి ఓ సంచిలో మృతదేహమై కనిపించడంతో కేసు విషాదాంతమైంది. ఈ కేసును మేడ్చల్ జిల్లా సూరారం పోలీసులు ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి విచారించగా, అసలు విషయం వెలుగుచూసింది. వివాహిత మీద కన్నేసిన నిందితుడు ఆమె కుమార్తెను హత్య చేశాడు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పాటగూడ గ్రామానికి చెందిన మిశ్రమ్ ప్రభాకర్ (40) ఏడు నెలల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇద్దరు కుమార్తెలు ఉన్న గ్రామానికే చెందిన మహిళతో కలిసి కుత్బుల్లాపూర్ పరిధి సూరారం జీవన్ జ్యోతినగర్ లో ఉంటున్నాడు. కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మహిళకు ఇద్దరు కూతుళ్లు కాగా, పెద్ద కూతురు జోష్న వయసు ఏడేళ్లు. ఈ క్రమంలో ప్రభాకర్ కు ఆ ప్రాంతానికే చెందిన తిరుపతి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ప్రభాకర్ తన ఇంట్లోనే తిరుపతితో కలిసి తరుచూ మద్యం సేవించేవాడు. ఆ క్రమంలో ప్రభాకర్ ఇంట్లో ఉన్న మహిళపై తిరుపతి కన్నేశాడు. ఇద్దరు పిల్లలు, ప్రభాకర్ అడ్డు తొలగించుకుంటే ఆ వివాహితను తన సొంతం చేసుకోవాలని భావించాడు. తన ప్లాన్ ప్రకారం అక్టోబర్ 12న ఉదయం వివాహిత పెద్ద కుమార్తె (7)ను తన ఇంటికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం తిరుపతి ఆ బాలికను తిరిగి తీసుకొచ్చి ప్రభాకర్ ఇంట్లో వదిలేశాడు. సాయంత్రం మరోసారి ప్రభాకర్ ఇంటికి వచ్చి చూడగా, ఎవరూ లేరని తెలుసుకున్నాడు. దాంతో బాలికకు మరోసారి మాయ మాటలు చెప్పి బైకు మీద తీసుకెళ్లాడు. అయితే రాత్రి అయినా బాలిక ఇంటికి తిరిగి రాకపోవడంతో ప్రభాకర్, మహిళ కలిసి సూరారం పోలీసులను ఆశ్రయించారు. బాలిక అదృశ్యమైందని ఫిర్యాదు చేసి వివరాలు ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ప్రత్యేక బృందాలతో బాలిక ఆచూకీ కోసం గాలించారు. ఈ క్రమంలో మేడ్చల్ పోలిస్‌స్టేషన్ పరిధి బాసరేగడి గ్రామం సమీపంలో ఓ సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. ఆ డెడ్ బాడీ అదృశ్యమైన చిన్నారిదేనని నిర్ధారించారు. బాలిక కనిపించకుండా పోయిన తరువాత నుంచి తిరుపతి జాడ లేకపోవడంతో పోలీసుల ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టారు. బాలికను బైకు మీద తీసుకెళ్లినట్లు సీసీ కెమెరాల ద్వారా ద్వారా గుర్తించిన పోలీసులు మంగళవారం నిందితుడు తిరుపతిని అరెస్ట్ చేశారు.

## దేశం గర్వించదగ్గ గిరిజన వీరుడు

### కుమ్రం భీం 84వ వర్ధంతికి కెటిఆర్ నివాళి

హైదరాబాద్,అక్టోబర్17అక్షరంన్యూస్)

దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు, గోండు బెబ్బులి కుమ్రం భీం 84వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. ఆయన ఆదివాసీ యోధుడు, అరణ్య సూర్యుడు, పోరాటాల పోతుగడ్డ మీద పుట్టిన అడవి తల్లి ముద్దుబిడ్డ అని చెప్పారు. ఉద్యమ బాటలో, ఉజ్వల ప్రగతి దారిలో జల్.. జంగల్.. జమీన్ నినాదమే స్ఫూర్తిగా కొమురం భీం ఆశయాల అడుగు జాడల్లో పయనించామని తెలిపారు. కొండల్లో కోనల్లో వున్న ప్రతి గూడేనికి, తండాకు స్వచ్ఛమైన మంచినీళ్ల సరఫరాతో విష జ్వరాల చావుల నుంచి విముక్తి కల్పించామని వెల్లడించారు. 4 లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై హక్కులు కల్పిస్తూ.. అడవి బిడ్డలకు పట్టాభిషేకం చేశామని గుర్తుచేశారు. మావనాటే మావరాజ్.. 'మా గూడెంలో మా తండాలో మా రాజ్యం' ఆకాంక్ష స్వరాష్ట్రంలో నెరవేరిందని చెప్పారు. 2,471 గిరిజన పంచాయతీల్లో స్వయం పాలనా జెండా ఎగిరిందని అన్నారు. అవకాశాల్లో జనాభా దామాషా ప్రకారం సముచిత వాటా దక్కేలా గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుతూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. 188 గురుకుల పాఠశాలలు, 125 గురుకుల ఇంటర్ కాలేజీలు, 22 గురుకుల డిగ్రీ కళాశాలలతో అడవి బిడ్డల విద్యా వికాసానికి నిబద్ధతతో కృషి చేశామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ తో విదేశీ చదువుల కలలు సాకారం, గిరిజన యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దిన సీఎంఎస్టీఈఐ స్కీం, ఆ మహనీయుని పేరుతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన కుమరం భీం ఆదివాసీ భవన్, సేవాలాల్ బంజారా భవన్లు గిరిజన అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. గిరిజన సంస్కృతికి గొప్ప గౌరమైన సమ్మక్క సారక్క జాతర, నాగోబా, జంగుబాయి, చెంచుల బౌలాపూర్, ఎరుకల నాంచారమ్మ, గాంధారి మైసమ్మ, కొలాం పండుగలకు భారీగా నిధులు విడుదల చేశామని, అధికారికంగా నిర్వహించామని వెల్లడించారు. అస్తిత్వ ఉద్యమాలకు, ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య ప్రేరణ అందించే రణధీరుడు కుమ్రం భీంకు ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు.

## చిన్న తిరుపతిలో అశ్వయుజ బ్రహ్మోత్సవాలు

### మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి



ఏలూరు,అక్టోబర్17( అక్షరంన్యూస్)

ప్రముఖ పుణ్య క్షేత్రం ద్వారకా తిరుమల చిన తిరుపతిలో ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 5వ రోజు గురువారం చిన వెంకన్న మోహిని అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉదయం సింహ వాహనంపై స్వామివారి ఊరేగింపు జరగనుంది. అలాగే రాత్రి 8 గంటలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం జరగనుంది. అనంతరం వెండి గరుడవాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరుగుతుంది. కాగా ద్వారకా తిరుమలలో ఏడాదిలో

రెండు సార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఒకసారి వైశాఖమాసంలో, మరోసారి అశ్వయుజ మాసంలో స్వామివారికి వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుపుతారు. ఈ బ్రహ్మోత్సవాలను ఎనిమిది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. 18న (శుక్రవారం) ద్వారకా తిరుమలలోని మాఢ వీధుల్లో స్వామివారి రథోత్సవం నిర్వహిస్తారు. అశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు జరిగే 8 రోజులపాటు వివిధ వాహనాలపై స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ ఎనిమిది రోజులపాటు ద్వారకా తిరుమలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి.. చిన వెంకన్నను దర్శించుకుంటారు. కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా.. నిత్యార్జిత కళ్యాణాలు, సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు. ఉత్సవాల కోసం ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రధాన ఆలయంతో పాటు.. నాలుగు రాజగోపురాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం శ్రీహరి కళాతోరణంలో భక్తుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భద్రత పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్నిరకాల చర్యలు చేపట్టారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు.

ఃూగా18వ తేదీ రాత్రి ఏడు గంటలకు స్వామివారికి రథోత్సవం నిర్వహిస్తారు. శనివారం (19వ తేదీ) ఉదయం ఏడు గంటలకు చక్రస్నానం, రాత్రి ఏడు గంటలకు శ్రీవారి ధ్వజావరోహణ కార్యక్రమాలు జరుగుతాయి. సోమవారం (20వ తేదీ) ఉదయం తొమ్మిది గంటలకు చూర్ణోత్సవం, వసంతోత్సవం జరుగుతుంది. రాత్రి ఏడు గంటలకు ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పవళింపు సేవ, శ్రీపుష్పయాగంతో ఉత్సవాలు ముగుస్తాయి.

## ఖాజీల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

### మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

అమరావతి,అక్టోబర్17(అక్షరంన్యూస్)) రాష్ట్రంలో ప్రభుత్వ ఖాజీల సమస్యలన్నింటినీ ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సచివాలయంలో ప్రభుత్వ ఖాజీల ప్రతినిధులతో ఆయన గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన మైనార్టీల సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరించేందుకు ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఖాజీలందరూ నైతికతతో న్యాయంగా సేవలందించాలని, చట్ట పరిధిలో పనిచేసి మన్ననలు పొందాలని సూచించారు. ఖాజీల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖాజీల ప్రతినిధులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరిస్తూ? ప్రస్తుతం ఒక ప్రభుత్వ ఖాజీ ఉన్నచోట మరొకరిని, లేదా అదనపు ఖాజీని నియమించకూడదన్నారు. గత ప్రభుత్వం ఖాజీల చట్టానికి విరుద్ధంగా నియోజకవర్గానికి ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఖాజీలను నియమించిందని చెప్పారు. ఉన్నవారికి కాలపరిమితిని తొలగించి క్రమబద్ధీకరించాలని కోరారు. ఎయిడెడ్, నాన్ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో ఉర్దూను ద్వితీయ భాషగా పరిగణించాలన్నారు. ఖాజీల అవసరాలకు తగ్గట్టుగా మొబైల్ యాప్ రూపొందించాలని కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609